




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 125 | బుధవారం 11 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 125 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 11 WEDNESDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00


## నేరగాళ్లకు వణుకు పుట్టాలి: పోలీసులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి:రాష్ట్రంలో మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని, గంజాయి మురాల ఆగడాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని, వంద శాతం మార్పు కనిపించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఇతర ఉన్నతాధికారులతో శాంతిభద్రతల అంశంపై సీఎం సమీక్ష నిర్వహించారు.ఇటీవల అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, రామగిరి మండలంలో బాలికపై సామూహిక అత్యాచారం, ఏడుగురాళ్లపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యం ఘటనలపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసుల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్న ఆయన, నిందితులకు తక్షణమే శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దర్యాప్తును వేగవంతం చేసి, ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, ట్రయల్స్ త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. పక్కా ఆధారాలు సేకరించి, నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని తెలిపారు. "ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడే పరిస్థితి తీసుకురావాలి. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలి" అని సీఎం అన్నారు.గత ఐదేళ్లలో నేరగాళ్లపై సరైన నియంత్రణ లేకపోవడం, గంజాయి, డ్రగ్స్ వంటి వాటిపై ఉదాసీనత వల్లే నేరగాళ్లు రెచ్చిపోయారని, ఆ పాత అలవాట్లను కొందరు ఇంకా మానడం లేదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారిని నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే ముందస్తుగా అదుపులోకి తీసుకుని హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు.ఇదిలా ఉండగా, అనంతపురం జిల్లాలో యువతి హత్య ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. ఘటనపై తీసుకున్న చర్యలను మూడు రోజుల్లోగా నివేదించాలని ఏపీ డీజీపీకి లేఖ రాసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై కొన్నేళ్లుగా అత్యాచారం జరుగుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు, పరారీలో ఉన్న మిగతా వారిని త్వరలో పట్టుకుంటామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ తెలిపారు.

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్



అమరావతి: అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన సాక్షి ఛానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయనకు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టు నేడు ఆదేశాలు జారీ చేసింది.సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును హైదరాబాద్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయనను ఇవాళ గుంటూరు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినేని శ్రీనివాసరావును తదుపరి చర్యల నిమిత్తం గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

## సజ్జలకు నోటీసులు పంపిస్తాం... విచారణకు రావాల్సిందే: రాయపాటి శైలజ



అమరావతి:వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. సజ్జల రామకృష్ణారెడ్డికి త్వరలోనే నోటీసులు పంపిస్తామని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మంగళవారం స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో ఆదేశించనున్నట్లు తెలిపారు.మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజను కలిసిన రాజధాని ప్రాంత మహిళలు, సజ్జల వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు అందజేశారు. వైసీపీ నాయకులకు అమరావతి మహిళలంటే చులకన భావం ఏర్పడిందని వారు వాపోయారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమ కేసులు బనాయించి తమను తీవ్రంగా వేధించారని, ఇప్పుడు ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆ పార్టీ నాయకులు తమను మానసికంగా మరింత క్షోభకు గురిచేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు.రాష్ట్రంలో వైసీపీ కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం కావడానికి రాజధాని మహిళలే కారణమంటూ తమను కించపరిచేలా సజ్జల వ్యాఖ్యానించడం తగదని వారు హితవు పలికారు. ఇటువంటి వ్యాఖ్యలు తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజధాని మహిళల నుంచి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ, ఈ విషయాన్ని జాతీయ మహిళా కమిషన్ కు కూడా వివరిస్తామని తెలిపారు. మహిళల నుంచి అధికారికంగా ఫిర్యాదు అందకముందే, మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించిందని, ఈ మేరకు ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్‌కు ఒక లేఖ కూడా రాసినట్లు ఆమె పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు మహిళల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం తగదని శైలజ అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కమిషన్ ఎదుట హాజరై తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని ఆమె తేల్చిచెప్పారు.

## ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ రిజల్ట్ విడుదల



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 సర్వీసుల భర్తీ ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఏడాది మే నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ మెయిన్స్ పరీక్షలను నిర్వహించగా, సుమారు నాలుగు వేలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు.పరీక్షలు ముగిసిన నెల రోజుల వ్యవధిలోనే ఏపీపీఎస్సీ ఎటువంటి జాప్యం లేకుండా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను ప్రకటించడం గమనార్హం. ఎంపికైన అభ్యర్థుల జాబితాను కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.మెయిన్స్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో మౌఖిక పరీక్షలకు (ఇంటర్వ్యూలకు) ఎంపిక చేసినట్లు ఏపీపీఎస్సీ వర్గాలు తెలిపాయి. ఈ ఇంటర్వ్యూలను జూన్ 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. ఇంటర్వ్యూలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, కాల్ లెటర్లను త్వరలోనే అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రక్రియ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1 స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు తదుపరి సమాచారం కోసం ఎప్పటికప్పుడు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

## రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై దాడులు అప్రజాస్వామికం: జగన్



అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా సాక్షి మీడియా కార్యాలయాలపై వ్యవస్థీకృత దాడులు జరుగుతున్నా యని, ఇది అప్రజాస్వామికం అని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఇవి ప్రజాస్వామ్యంపై ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం జరుగుతున్న దాడులని ఆయన అభివర్ణించారు. సాక్షి టీవీ యాంకర్, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ ను జగన్ ఖండించారు. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేయగా, మంగళవారం గుంటూరులోని కోర్టు ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సాక్షి చానల్లో కొమ్మినేని వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ కార్యక్రమంలో అమరావతి ప్రాంత మహిళలపై కించపరిచేలా మాట్లాడారన్నది ఆయనపై ఉన్న ఆరోపణ. అయితే, కొమ్మినేని ఎప్పుడూ అనని మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు వక్రీకరించి, ఆయనపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేయించారని జగన్ ఆరోపించారు."మహిళల గౌరవాన్ని కాపాడే నెపంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం టీడీపీ మూకలు పలు జిల్లాల్లోని సాక్షి యూనిట్ కార్యాలయాలను ధ్వంసం చేశాయి. ఇది మహిళల పట్ల ఆందోళనగా చిత్రీకరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరొకటి కాదు" అని జగన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు, ఆయన బావమరిది బాలకృష్ణ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఈ సందర్భంగా జగన్ ప్రస్తావిస్తూ, వారి నైతికతను ప్రశ్నించారు. "కోడలు అత్తగారిని కాకుండా భర్తనే ఇష్టపడుతుంది కదా అని మీరొకసారి అన్నారు. మీ బావమరిది అయితే అమ్మాయి కనిపిస్తే ముద్దయినా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి అన్నారు. మహిళలను గౌరవించే విషయంలో ఇవి మీ ప్రమాణాలు!" అని జగన్ రాశారు.తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలు, బాలికలకు భద్రత, న్యాయం కల్పించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మాజీ సీఎం ఆరోపించారు. అనంతపురంలో అదృశ్యమై, ఆ తర్వాత దారుణంగా హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కేసులో అధికారులు సత్వర చర్యలు తీసుకోలేదని ఆయన ఉదహరించారు. అలాగే, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో 9వ తరగతి బాలికను 14 మంది ఆరు నెలలుగా బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారం చేసినా పోలీసులు ఆమె ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని ఎత్తి చూపారు."కేవలం ఏడాది టీడీపీ పాలనలో 188 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలు జరిగాయి, వారిలో 15 మంది హత్యకు గురయ్యారు. వేధింపులు, హింసకు సంబంధించిన వందలాది కేసులు శిక్ష పడకుండానే మిగిలిపోయాయి" అని జగన్ పేర్కొంటూ, ఇది శాంతిభద్రతల పూర్తి వైఫల్యమని అన్నారు.టీడీపీ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రజా భద్రతను నాశనం చేసిందని కూడా ఆయన ఆరోపించారు. "ఓట్లు దక్కించుకోవడానికి 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' వంటి బూటకపు హామీలిచ్చారు, కానీ అధికారంలోకి వచ్చాక ప్రతీ హామీని మోసం చేశారు. ప్రజలు ఇప్పుడు మిమ్మల్ని విఫలమైన, అవినీతిపరుడైన, అసమర్థ ముఖ్యమంత్రిగా చూస్తున్నారు" అని జగన్ విమర్శించారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి చంద్రబాబు ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు, మీడియా మానిప్యులేషన్‌ను ఉపయోగించి అబద్ధాలు ప్రచారం చేస్తూ, ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని జగన్ ఆరోపించారు. "చంద్రబాబు గారూ, మీ డైవర్షన్ పాలిటిక్స్ ఎప్పటికీ పనిచేయవు. ప్రజలు గమనిస్తున్నారు, వారు మిమ్మల్ని నిలదీస్తారు" అని ఆయన హెచ్చరించారు.

### అఖిల పక్ష బృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ..

## థరూర్‌కు షేక్ హ్యాండ్!



'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన తర్వాత, భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి వివిధ దేశాల రాజధానులలో పర్యటించిన పలు పార్టీల ప్రతినిధి బృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, ప్రతినిధి బృందాల సభ్యులు తమ పర్యటన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇప్పటికే ఈ ప్రతినిధి బృందాలతో సమావేశమై, పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క బలమైన వాదనలను ప్రపంచానికి తెలియజేయడంలో వారు చేసిన కృషిని ప్రశంసించారు. సుమారు 50 మందికి పైగా సభ్యులతో కూడిన ఏడు ప్రతినిధి బృందాలు ఈ పర్యటనలు చేపట్టాయి. వీరిలో అధికశాతం ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కాగా, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. ఈ బృందాలు మొత్తం 33 విదేశీ రాజధానులు మరియు యూరోపియన్ యూనియన్‌ను సందర్శించాయి.ఈ ప్రతినిధి బృందాలలో నాలుగు పాలక కూటమికి చెందిన ఎంపీల నేతృత్వంలో పర్యటించాయి. వీటిలో రెండు బీజేపీ, ఒకటి జేడీ(యూ), మరొకటి శివసేన పార్టీలకు చెందినవి. మిగిలిన మూడు బృందాలకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నాయకత్వం వహించారు. కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ(ఎస్పీ) పార్టీల నుంచి ఒక్కో ఎంపీ చొప్పున ఈ బృందాలకు నేతృత్వం వహించారు.వివిధ ప్రాంతాలకు వెళ్లిన ఈ బృందాలకు బీజేపీ ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, బైజ్యంత్ పండా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే వంటివారు నాయకత్వం వహించారు. ఉగ్రవాదంపై పోరాటంలో జాతీయ ఐక్యత సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపింది. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వంటి వారు కూడా పాలక కూటమి సభ్యులతో కలిసి విదేశాల్లో భారత వాణిని బలంగా వినిపించారు.ఈ ప్రతినిధి బృందాలలో కేంద్ర మాజీ మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్ వంటి ప్రముఖ మాజీ పార్లమెంట్ సభ్యులు కూడా పాలుపంచుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# అక్రమ మద్యం నాటు సారా నిర్మూలించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి: బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల,జూన్ 10 (రాయల్ జర్నలిజం) నాటు సారా నిర్మూలనపై నవోదయం 2.0 అవగాహన కార్యక్రమాలపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది.నాటు సారా తయారీని అధికారులు పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. మద్యం అక్రమ విక్రయాలు జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు. గోవా నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న మద్యంను అరికట్టాలని సూచించారు. చాక్లెట్లు, ద్రవపదార్థాల రూపంలో గంజాయి విక్రయాలు జరిగితే సహించేది లేదన్నారు. చీరాల మండలంలో తొమ్మిది గ్రామాలు, నగరం మండలంలో ఐదు గ్రామాలు, బాపట్ల మండలంలో రెండు గ్రామాలు, రేపల్లె మండలాలలో ఒక గ్రామంలో నాటు సారా ఉత్పత్తులు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. 17 గ్రామాలలో 65 కుటుంబాలు రహస్యంగా నాటు సారా ఉత్పత్తి చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇప్పటికే గడిచిన నాలుగు నెలలలో 43 కేసులు నమోదయాయని, 29 మందిని అరెస్టు చేశామన్నారు. ఆ కుటుంబాల వారిని వృత్తి నుంచి మాన్పించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆ కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాల వారికి పునరావాసం కల్పించి, డి అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్యం అందించాలన్నారు. ప్రజలలోనూ చైతన్యం తీసుకురావాలన్నారు. నాటు సారా ఉత్పత్తులను బాపట్లలో పూర్తిగా అరికట్టడానికి మండల, గ్రామస్థాయిలో కమిటీలు నియమించామన్నారు. ఈ కమిటీలు అత్యంత చురుగ్గా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. మహిళా పోలీసులు, సచివాలయాల సిబ్బందిని కమిటీలలో చేర్చాలన్నారు. కళాజాతా బృందాలతో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు ప్రజలలో నిర్వహించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు లభిస్తాయని సూచించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్ హేమంత్ నాగరాజు, ప్రొహిబిషన్ పర్యవేక్షణ అధికారి బి వెంకటేశ్వరరావు, కమిటీలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

**పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**

**50 వేల మందికి పైగా సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సాయం: ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

అద్దంకి,జూన్ 10(రాయల్ జర్నలిజం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ముందుగా అద్దంకి పట్టణంలో రూ.1.50 కోట్లతో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి, జిల్లా కలెక్టర్ వెంకట మురళి రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నియోజకవర్గంలో ఐదు ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పేందుకు అనుమతి ఇచ్చినట్లు గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. అద్దంకి పట్టణ పరిధిలో సుమారు రూ. 1.50



కోట్లు వెచ్చించి ఆసుపత్రిని నిర్మించినట్లు చెప్పారు. ఈ నెలాఖరుకి నియోజకవర్గం పరిధిలోని మరో 4 ఆరోగ్య కేంద్రాలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గం ప్రజల కోరిక మేరకు మేదరమెట్లలో త్వరలోనే డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపిన మంత్రి.. గడిచిన ఏడాదిలో కాలంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50,000 మందికి పైగా ఆర్థిక సాయం పొందారని మంత్రి పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలో 700 మందికి పైగా సీఎంఆర్ఎఫ్ తో లబ్ధిపొందారని మంత్రి గుర్తు చేశారు. అనంతరం అద్దంకి మండలం గోవాడ గ్రామ పరిధిలో నామ్ రోడ్డు నుంచి గోవాడ గ్రామానికి రూ. 1.20 కోట్ల వ్యయంతో కొత్త నిర్మించిన తారు రోడ్డును మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. తొలి దశలో రూ. 6 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో రోడ్లు వేశామని, మరో రూ. 7.5 కోట్లతో రెండో దశలో రహదారుల వేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కేంద్ర నిధులను వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. పనికి ఆహార పథకం కింద వచ్చే నిధులను కూడా పక్కదారి పట్టించారని ఆయన వాపోయారు. అన్ని ప్రాంతాలకు తాగునీట సరఫరా, రోడ్ల



నిర్మాణం, మరమత్తులతో పాటు మొత్తం 175 నియోజకవర్గాల పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరింత ప్రోత్సహించడానికే... షైనింగ్ స్టార్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిపివేసిన అభివృద్ధి పనులన్నింటినీ మరలా ప్రారంభించి పూర్తి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా వివరించారు. అనంతరం కొటికలపూడి పంచాయితీ, పార్వతీపురం గ్రామ పరిధిలో జల జీవన్ మిషన్ కింద సురక్షిత మంచినీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్థానికులతో ఆత్మీయసంభాషణ చేశారు. పలు అంశాలను ప్రజల వద్ద ప్రస్తావించారు.

**సామాన్యులకు పెద్ద పీట వేస్తూ....**

రాజకీయ పార్టీలకు అతీతంగా పల్నాడు ప్రాంతం ప్రజల్లో తనకంటూ ఒక సొంత బ్రాండ్ క్రియేట్ చేసుకున్న ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.., అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవాల్లోనూ తన మార్కు చూపిస్తున్నారు. సామాన్యులకు పెద్ద పీట వేస్తూ కోట్లాది



రూపాయిల అభివృద్ధి పనులను కూడా వారితోనే ప్రారంభం చేయిస్తూ... ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. ఎప్పుడూ అందుబాటులో ఉంటూ... ప్రజల అవసరాలను తీర్చుతున్నారు. అందుకే పల్నాడు ప్రాంత ప్రజలు కూడా తమ అభిమాన నేతను గుండెల్లో పెట్టుకుని ఆరాధిస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే నవ్యాంధ్ర నిర్మాణం సాధ్యం

**రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు**

**సూపర్ సిక్స్ పథకాల అమలతో ప్రజల జీవితాలలో వెలుగులు**

**ఏడాది పాలన పై స్పందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



చిత్తూరు,జూన్ 10 (రాయల్ జర్నలిజం) చిత్తూరు కూటమి ప్రభుత్వంతోనే నవ్యాంధ్ర నిర్మాణం సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో.., ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకొస్తున్న సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...,కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం ఓ ప్రకటనలో స్పందించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి.., ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగులేస్తున్నారని చెప్పారు.సూపర్ సిక్స్ పథకాల అమలతో ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు.ఇప్పటికే కేంద్ర నుంచి వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించి, పోలవరం ప్రాజెక్టు.., అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించి.., ఏపీ ప్రగతికి బాటలు వేసారని ఆయన తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపేందుకు.., ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి,.. శంకుస్థాపనలు చేయించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎంతో ప్రగతిని సాధించామని.., భవిష్యత్తులో ప్రజలు శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తామని..చెప్పడానికి తాను గర్వపడుతున్నట్లు చిత్తూరు ఎంపి ఆనంద వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన

# పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు యోగాంధ్రా కార్యక్రమంలో పాల్గొనాలి

గుంటూరు,జూన్ 10 (రాయల్ జర్నలిజం)గుంటూరు జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యోగాంధ్రా 2025 కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తూ నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం సక్రమంగా నిర్వహించేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి తో కలిసి యోగాంధ్రా 2025 కార్యక్రమాలు నిర్వహణపై మున్సిపల్ కమిషనర్లు , ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన భారీ స్థాయిలో యోగాసనాలు కార్యక్రమం నిర్వహించడానికి




ముందస్తుగా జూన్ 14వ తేదీన యోగాసనాల కార్యక్రమం నిర్వహించడానికి ప్రదేశాల గుర్తింపు, మాస్టర్ ట్రైనర్స్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు.

# పొగాకు రైతులను ఆదుకుంటాం వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది

చీరాల,జూన్ 10 (రాయల్ జర్నలిజం) బ్లాక్ బెర్లీ పొగాకును ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. చీరాల మండలం పేరాలలోని ఏపీ మార్క్ ఫెడ్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములో నూతనంగా ఏర్పాటుచేసిన బ్లాక్ బెర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, చీరాల శాసనసభ్యులు ఎం మాల కొండయ్య కలిసి రిబ్బన్ కత్తిరించి మంగళవారం ప్రారంభించారు. నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికే ఏపీ మార్క్ ఫెడ్ ని ప్రభుత్వం రంగంలోకి దించిందని కలెక్టర్ చెప్పారు. కంపెనీల మాటలు నమ్మి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని రైతులు బ్లాక్ బెర్లీ పొగాకును సాగు చేసి మోసపోయారన్నారు. అలాంటి రైతుల క్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బెర్లీ పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం చీరాల, పర్చూరు మండలాలలో రెండు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మరో మూడు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల వద్ద 7.48 లక్షల క్వింటాళ్ల పొగాకు ఉన్నట్లు గుర్తించామన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా 1.48 లక్షల క్వింటాళ్ల పొగాకును కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 16 నుంచి విస్తృతంగా పొగాకు కొనుగోలు చేపడుతామన్నారు. మార్క్ ఫెడ్ తోపాటు ఇతర కంపెనీలు కొనుగోలు చేసేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన పొగాకును ప్రాసెసింగ్ చేసి ఏడాది వరకు నిల్వ ఉంచేలా ఏర్పాట్లు చేశామన్నారు. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను ఇందుకోసం



వినియోగిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో రైతులు ఇలాంటి పరిస్థితులతో ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పిస్తామన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని భూముల పరిస్థితులు, భూసారం ఆధారంగా ఎలాంటి పంటలు వేయాలో పరీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను గుర్తించి మొక్కజొన్న, శనగ, వేరుశెనగ వంటి పంటలను సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ఈ ఏడాది జూలై నెలలోనే కృష్ణా పశ్చిమ డెల్టా, ఎన్ఎస్పి నీరు విడుదల కానుందన్నారు. ఆ దిశగా పంటలు సాగు చేసుకునేలా రైతులను చైతన్య పరుస్తామన్నారు.పొగాకు రైతులను ఆదుకుంటాం, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య తెలిపారు. బ్లాక్ బెర్లీ పొగాకుకు గత ఏడాది క్వింటా ధర రూ.17 వేలు పలికిందని, ప్రస్తుతం రూ.7000లకు దిగజారటంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. కంపెనీల మాట విని పొగాకు పంటను అధికంగా ఉత్పత్తి చేయడంతోనే ఈ సమస్య ఎదురయ్యిందన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించడానికే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పొగాకును కొనుగోలు చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ జీఎం కరుణశ్రీ, ఆర్డీవో చంద్రశేఖర్, తహసిల్దార్ గోపికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు యోగా డే లో భాగస్వామ్యులు కావాలి




గుంటూరు,జూన్ 10 (రాయల్ జర్నలిజం)యోగా వల్ల మానసిక,శారీరక ఆరోగ్యం బాగుంటుందని , యోగాంధ్ర -2025 లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు.మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మంగళగిరి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎకో పార్క్ ఆవరణలో నిర్వహించిన యోగాంధ్ర -2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర-2025 క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో, అన్ని ప్రాంతాల్లో నెలరోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఇది రాష్ట్ర ప్రజల అందరి కార్యక్రమమని , రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు యోగా డే లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , డిఎఫ్ఓ



(టెరిటోరియల్ ) హిమ శైలజ,యంటీయంసీ అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మక పెంచుతున్న సమ్మర్ క్యాంప్

## సమ్మర్ క్యాంపు ముగింపు సభలో ఆర్డిఓ శ్రీరమణి, డిఎస్పి శ్రీహరిరాజు

(పెద్దాపురం, (రాయల్ జర్నలిజం) సమ్మర్ క్యాంపులు విద్యార్థుల్లో సృజనాత్మక పెంచుతున్నాయని వాటి ద్వారా విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇచ్చినట్టు అవుతుందని పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీరమణి, డి.ఎస్.పి శ్రీహరి రాజు అన్నారు. పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు జరిగిన సమ్మర్ క్యాంప్ ముగింపు సభ పిసిసి గౌరవ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాస్ అధ్యక్షతన పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో డిఎస్పి హాజరై ప్రసంగించారు.




విద్యార్థులకు విజ్ఞానం వినోదం వికాసం కల్పించడం లక్ష్యంగా సాగుతున్న సమ్మర్ క్యాంపు విజయం సాధించింది అన్నారు. 200 పైబడి విద్యార్థులు సమ్మర్ క్యాంపులో పాల్గొనడం అంటే ఇది రాష్ట్రంలోనే గొప్ప విషయం అన్నారు. కరాటే యోగ కోలాటం డాన్స్ సైన్స్




ప్రయోగాలు మ్యాజిక్కు క్రాఫ్ట్, కరసాము అంశాలతో పాటుగా చదువును కూడా మర్చిపోకుండా నేర్పడం విద్యార్థులకు ఉపయోగపడిందన్నారు. భవిష్యత్తు తరాలను అందించడానికి ఇలాంటి సమ్మర్ క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సమ్మర్ క్యాంపు సహకరించిన విద్యార్థులు తల్లిదండ్రులు దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. చేనేత సొసైటీ అధ్యక్షులు ముప్పన వీర్రాజు, బాలల రంగం రాష్ట్ర కన్వీనర్ కోరెడ్ల రమాప్రభ, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ వర్మ, మన పెద్దాపురం ఫేస్బుక్ అడ్మిన్ నరేష్ పెదిరెడ్డి, మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి రాజేష్ కుమార్ దేవత, యుటిఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి బేబీ రత్నం, ఫోటో స్టూడియో యూనియన్ అధ్యక్షులు అల్లక రమణ పాల్గొన్నారు. పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ కార్యదర్శి రొంగల అరుణ్ స్వాగతం పలుకుగా, కోశాధికారి కూనిరెడ్డి రవికుమార్ వందన సమర్పణ చేశారు. ఈసమ్మర్ క్యాంప్ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆకట్టుకున్న కళారూపాలుముగింపు సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కందుకూరి వీరేశలింగం జీవిత చరిత్ర వివరిస్తూ రూపకాన్ని ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ నడుంచాలని కోరుతూ నృత్యరూపకాన్ని ప్రదర్శన చేశారు. తేనెల తేటల మాటలతో, సావిత్రిబాయి పూలే జీవితం, పల్లెల్లో ఆటలు వివరిస్తూ కోలాటం ప్రదర్శన చేశారు. సమ్మర్ క్యాంపు నేర్చుకున్న కరాటే కర్ర సాము వెస్ట్రన్ డాన్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. కోలాటాన్ని అంజలి అనూష జశ్విత, వెస్ట్రన్ డాన్స్ సందీప్ లోకేష్, కరాటే తెప్పల యోగేష్, కర్ర సభ నేలపాలకృష్ణ, జానపద కళారూపాలు అమృత, నమ్రత, మ్యాజిక్ షో బుద్ధ శ్రీనివాస్ తదితరు నేర్పించారు. విద్యార్థిని విద్యార్థులు కళారూపాల ప్రదర్శనలు పాల్గొన్నారు. ఈపోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు కరువైన రక్షణ

- అత్యాచార ఘటనల్లో తక్షణ చర్యలు ఏవి?
- హోమ్ మంత్రి మహిళ అయివుండి ఎందుకు స్పందించడం లేదు
- భారతమ్మను నిందించడం తగదు
- మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించాలి, భారతికి క్షమాపణ చెప్పాలి
- అంబేద్కర్ విగ్రహానికి మార్తి లక్ష్మి ఆధ్వర్యంలో వినతి పత్రం




రాజమహేంద్రవరం (రాయల్ జర్నలిజం): బాబా సాహెబ్ డా బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కాకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలుచేస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా విభాగ అధ్యక్షులు మార్తి లక్ష్మి విమర్శించారు. మహిళలకు రక్షణ అంటూ సీఎం చంద్రబాబు చెప్పడమే కానీ నిజానికి రక్షణ లేకుండా పోయిందన్నారు. కూటమి పాలనలో రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు భద్రత లేకుండా పోయిందని వైసిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మార్తి లక్ష్మి ఆధ్వర్యాన మంగళవారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా డా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. రుడా మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల మహిళా అధ్యక్షులు పోలు విజయలక్ష్మి, ఇమంది విజయకుమారి, దాకారపు బంగారమ్మ, ముప్పిడి దమయంతి, అంగాడ సత్యప్రియ, చీరాల ఉమాదేవి, అలాగే ఎస్. భవాని ప్రియ తదితరులతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. మహిళలపై దాడులు అరికట్టాలని, వైఎస్ భారతికి క్షమాపణ చెప్పాలని మహిళలు నినదించారు. ఈసందర్భంగా మార్తి లక్ష్మి మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే కనీసం హోమ్ మంత్రి మహిళ అయివుండి కూడా దానిపై మాట్లాడక పోవడం దారుణమన్నారు. అత్యాచారాలకు గురైన మహిళల గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. మహిళలకు న్యాయం చేస్తామని చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మహిళల రక్షణ గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళలపై అత్యాచారాలు చేస్తున్నవారిని అరెస్ట్ చేయాలనీ, భవిషత్తులో మహిళలపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అలాగే సాక్షి ఛానల్ లో జరిగిన డిబేట్ లో ఒక తప్పుమాట దొర్లిందని సాక్షి ఆఫీసుల దగ్గర ఆందోళన చేయడం, భారతిని, జగన్ ని నిందించడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. భారతికి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు. మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కోసం, ఎస్సీ ఎస్టీ , బడుగు బలహీన వర్గాల కోసం డా అంబేద్కర్ కృషి చేసి, రాజ్యాంగంలో హక్కులు కూడా పొందు పరిస్తే, కూటమి ప్రభుత్వం ఆ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా ఇంకా హామీలు అమలుచేయలేదని వెన్నుపోటు దినం పేరుతో వైసిపి ఆందోళన చేయడాన్ని జీర్ణించుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ కి కూటమి ప్రభుత్వం తెరలేపిందని ఆమె



విమర్శించారు. అందులో భాగంగానే సాక్షి ఛానల్ లో ఒక తప్పు దొర్లిందని భారతిని నిందిస్తూ చేస్తున్న రాద్ధాంతం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తప్పు జరిగిందని సంబంధిత డిబేట్ లోని వ్యక్తులు క్షమాపణ చెప్పినప్పటికీ, సంబంధం లేని భారతమ్మను దూషిస్తూ రాద్ధాంతం చేయడంలో ఉద్దేశ్యమేమిటని ఆమె ప్రశ్నించారు. హోమ్ మంత్రి కూడా ఒక మహిళ అయివుండి కూడా సాటి మహిళల మనోభావాలు అర్థం చేసుకోకపోతే ఎలా గన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటె,మహిళలపై, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఆమె డిమాండ్ చేసారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ

మండపేట (రాయల్ జర్నలిజం) మండపేట పుర పాలక సంఘం నిధులు తో నూతనం గా నిర్మించిన శెట్టి బలిజ (బీసీ కమ్యూనిటీ హాల్) కళ్యాణ మండపం ను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి అధ్యక్షత వహించారు. మండపేట పురపాలక సంఘ సాధారణ నిధులు రూ.19.00 లక్షలతో 14వ వార్డు తెనుకుల వీధి లో నిర్మించిన బి.సి కమ్యూనిటీ హాల్ శెట్టి బలిజ కళ్యాణ మండలం ను ఆయన ప్రారంభించారు. 19వ వార్డు వల్లూరి వారి వీధి లో ఉన్న డొక్కా సీతమ్మ మహిళా స్వశక్తి భవనం లో రూ.43.87 లక్షలతో ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ టీవీ రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ,పట్టణ



టీడీపీ అధ్యక్షులు మత్సా నాగబాబు, మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాంబాబు, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, కుక్కల రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ లు పిల్లి గణేశ్వరరావు, వేగుళ్ల నారయ్య బాబు,వార్డ్ కౌన్సిలర్ శెట్టి కళ్యాణి,సొసైటీ మాజీ చైర్మన్ పెంకే గంగాధరం, వైస్సార్సీపీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ విత్తనోత్పత్తిలో ముందంచు



(పెద్దాపురం, (రాయల్ జర్నలిజం)కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం,వెంకటకృష్ణ రాయపురం గ్రామంలో పూర్తిగా వ్యవసాయ ఆదారిత కుటుంబంమనిగత 22సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నానని,అలాగే 2 ఎకరాలు సొంతం మరియు 28 ఎకరాలు కౌలుకితీ సుకుని వరి సార్వా మరియు దాళ్వా పండిస్తున్నానని సార్వకి స్వర్ణ మరియు 1318 మరియుదాళ్వాకి 3626 బోండాల సాగు చేసేవాడినాని అలాగే ప్రతి ఏడాది విత్తనాలు కోసం మార్కెట్ మరియుబయటి షాప్ లపై ఆదరపడేవాడినని, యేటా నా 30 ఏకారాలకు సుమారుగా 30 వేల రూపాలలు కేవలంవిత్తనాల కోసమే ఖర్చు చేసేవాడినని, అయితే ఏడు స%శీ%వత్సరాల క్రితం రిలయన్స్ ఫౌండేషన్ వారుమాగ్రామంలో వితనోత్పత్తి మరియు విత్తనశుద్ధి కార్యక్రమం నిర్వహించి తాద్వారా రైతులకి వాటిపైఅ వగాహన కల్పించారు.నకిలీ విత్తనాలు,ఖేలీలు కొన్ని ప్రైవేట్ కొంపెనీలు అధికదిగుబడులు పేరుతోరైతులకు విత్తనాలు విక్రయించడం వల్ల అవి రైతులు సాగుచేసి విత్తనాలు సరిగ్గామొలవకపోవడం,సరిగ్గా ఈనకపోవడం,ముందుగాపండటం, లేటుగా పండటం లాంటి సమస్యలు నుఎక్కువగా ఎదుర్కోవడం గూర్చి తెలియజేశారని,రైతులకు వితనోత్పత్తి కార్యక్రమం ల విత్తనలలో రకాలు గురించి తెలియజేశారని,వాటిలో బ్రీడర్,ఫౌండేషన్ మరియు సర్టిఫియెడ్ సీడ్ అనే మూడు రకాల విత్తనాల యొక్క ప్రముక్యతగూర్చితెలియజేసారు.ఫౌండేషన్ సీడ్ ను వితనోత్పత్తి కార్యక్రమం ద్వారా సాగు చేస్తే రాబోయే రెండు మూడు పంటలకు విత్తనం బయట కొనొక్కోకుండా మనమే విత్తనం తయారు చేసుకోవడం వల్లసరిపోతుందని, బయట షాపుల్లో దొరెకే విత్తనాలు వితనశుద్ధి చేసి వస్తాయని రైతులుఅనుకుంటారని,ఇదికేవలం అపోహ,విత్తనం వితనశుద్ధి చేయకపోతే తరువాత పోలా లో అనేక రకాల తెగుళ్ల ఆశిస్తాయని, వాటిలో చూస్తే ప్రధానంగా వేరుకుళ్ళు, అగ్గితెగులు మరియు ఇతరతెగుళ్లు పంటను ఆశించి పంటలో పెట్టుబడి ఖర్చు పెరుగుతుందని,విత్తనశుద్ధి ఏవిధంగా చేసుకోవలోచేసిచూపించారు, విత్తనశుద్దికి, సుడోమోనస్,కర్బండిజమ్,బావిస్టిన్పొడర్ ను ఉపయోగించామని,రైతు స్వయంగా విత్తనం తయారు చేసుకోవడం వల్లకలిగే ప్రయోజనాలను గురించి రిలయన్స్ ఫౌండేషన్ వారిని 20 కేజిల ఫౌండేషన్సీడ్ ఎంటీయూ 7029(స్వర్ణ) మరియు 15 కేజీలు ఎంటీయూ 1318 సమకూర్చమని అడిగానని, ఆ విత్తనాలన్నీ ఒక ఎకరం 40 సెంట్ల పొలం నారుమడి వేసుకుని ఊడ్చుకునేపద్ధతిలో లో సాగు చేసేవాడినని, పంటలోవచ్చే తెగుళ్లు, చీడ పీడల, వాతావరణ సమాచారం కోసం రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబరు 1800419 8800" కి కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకొనేవాడిని అదేవిధంగా రిలయన్స్ ఫౌండేషన్ వారు మా గ్రామం లో నిర్వహించిన ఇతర కార్యక్రమాలు అనగా అవగాహన కార్యక్రమం, ఆడియో కాన్ఫరెన్స్మరియు సామూహిక ఎలకల నివారణ కార్యక్రమలు నిర్వహించి అవగాహన కలిగించడం వలన పొలంలో ఖేలీలు ఏ ఏ దశల్లు గుర్తించాలి,ఎలా గుర్తించాలి, విత్తనం కోసం సేకరించే గింజలకి ఎంత తేమ శాతంఉండాలో తెలుసికొనేవాడినని,నా ఎకరం 40 సెంట్ల పొలం లో సాగుచేసిన ఎంటీయూ 7029(స్వర్ణ) 25 బస్తాలు మరియుఎంటీయూ 1318 31 బస్తాల దిగుబడి వచ్చింది. నా అవసరానికి తదుపరి పంటకి నాట్లు వేయడానికిఎంటీయూ 7029(స్వర్ణ) 2 బస్తాలు, ఎంటీయూ 1318 4 బస్తాలు ఉంచుకున్నాను. మిగతా 50 బస్తాలనుగ్రామము మరియు ఇతర గ్రామాలలోని మిగతా రైతులుకి విత్తనం కోసం ఒక్కో బస్తా 2500రూపాయలు చొప్పున విక్రయిచను. 50 బస్తాలకు గాను 125000 రూపాయలు ఆదాయం వచ్చింది.మాములగా 75 కేజిల బస్తా రేటు 1650 ఉంది. కానీ విత్తనం కోసంవిక్రయించడం వల్ల ఒక్కొబస్తా పై అదనంగా 850 రూపాయలు వచ్చింది. ఈవిదంగా 50 బస్తాలపై44100 రూపాయల అదనపు ఆదాయం వచ్చింది. నేను ప్రతి యేటా వితనం పై చేసే ఖర్చు 30000రూపాయలు కలిపి 74100 రూపాయల వితనోత్పత్తి చేయడం ద్వారా లాభిచడం జరిగింది.. ఇదికేవలం వితనోత్పత్తి చేయడం ద్వారానే సాధ్యమైంది . నేను రాబోయే రెండు పంటలకు విత్తనం కొనుక్కోకుండా నేనే స్వయంగా విత్తనం తయారుచేసుకుంటాను. వీటితో పాటు గత 7 సవత్సరాల నుండి వితనోత్పత్తి ద్వారా వచ్చే అదనపు ఆదాయాన్ని నా తదుపరి పంట పెట్టుబడికివాడుకోవడంతోపాటు నా కుటుంబ అవసరాలకు వినియోగిం చుకుంటున్నానని,మా రైతులకు ఉపయోగపడే ఇంత మంచి వితనోత్పత్తి కార్యక్రమం నిర్వహించే రిలయన్స్ఫౌండేషన్ వారికి మా గ్రామ రైతుల తరుపున మా కుటుంబం తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని,దేసినీడి వీర వెంకట రమణ తఅన్నారు.



# సినీ... సేవారంగాల ద్వారా ప్రజలకు చేరువైన బాలయ్య

- అఖండ -2 టీజర్ ఇండస్ట్రీని షేక్ చేస్తోంది: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- బైపాస్ రోడ్డులో నందమూరి బాలకృష్ణ బస్టాండ్ పునః ప్రారంభం

రాజమహేంద్రవరం (రాయల్ జర్నలిజం)
సినీ హీరోగా ప్రేక్షకులను అలరిస్తున్న నందమూరి బాలకృష్ణ బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ద్వారా, ప్రజాప్రతినిధిగాను ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కొనియాడారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు నిధులతో పునర్నిర్మించిన బైపాస్ రోడ్డులోని నందమూరి బస్ షెల్టర్ ను హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటులు బాలయ్య పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, కాశి నవీన్ కుమార్, బుడ్డిగ రాధా తదితర పార్టీ నాయకులు, బాలకృష్ణ అభిమానులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గుడా మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సూచన మేరకు ఈ బస్ షెల్టర్ ను తీర్చిదిద్దామని చెప్పారు. స్థానిక 6వ వార్డుకు చెందిన టీడీపీ నగర ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు పర్యవేక్షణలో బాగు చేయించినట్లు ఆయన తెలిపారు. బాలకృష్ణ నటుడిగా ఎన్నో విలక్షణ పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్నారని, బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మరోవైపు హిందూపురం శాసనసభ్యునిగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు




అన్నారు. అఖండ-2 టీజర్ ఇండస్ట్రీని షేక్ చేస్తోందని, బాలయ్యబాబు నటన నెక్స్ట్ లెవెల్ లో ఉందని ఆయన చెప్పారు. అఖండ-1 పెద్ద హిట్టయ్యిందని, అఖండ-2 అంతకుమించి ఉంటుందని టీజర్ ద్వారా శాంపిల్ చూపించారని ఆయన అన్నారు. బాలకృష్ణ భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి సినిమాల్లో నటించి అలరించాలని, ప్రజలకు సేవా కార్యక్రమాల ద్వారా మరింత సేవ చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో స్కూల్ విద్యార్థులకు పండగే.. ఒక్కొక్కరికి రూ.2,279 ఉచితంగా, రెడీగా ఉండండి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది! బడులు తెరిచే రోజే విద్యార్థుల చేతికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లు అందనున్నాయి. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, బూట్లు.. ఇలా ఎన్నో ఉన్నాయి ఈ కిట్‌లో! నాణ్యతకు పెద్దపీట వేస్తూ, ప్రతి విద్యార్థికీ ఒకేసారి అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇంతకీ ఈ కిట్‌లో ఇంకేమున్నాయి? దీని వెనుక ఉన్న ప్రభుత్వ వ్యూహం ఏమిటి?ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కూల్ విద్యార్థులకు తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12న స్కూల్స్ తిరిగి తెరిచే రోజునే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్‌లను అందించడానికి ఏర్పాట్లు చేసింది. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి అవసరమైన పాఠ్య పుస్తకాలు (టెక్స్ట్ బుక్స్) ఉంటాయి. అలాగే వర్క్ బుక్స్, నోట్ బుక్స్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ కూడా ఇస్తారు. ప్రతి విద్యార్థికి మూడు జతల యూనిఫాం, ఒక బ్యాగ్, బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్ట్ కూడా ఇస్తారు. ఒకటో తరగతి పిల్లల కోసం బొమ్మలతో కూడిన డిక్షనరీని ప్రత్యేకంగా తయారు చేశారు. ఈ నెల 20న తల్లిదండ్రుల, ఉపాధ్యాయ కమిటీ (పీటీఎం) సమావేశం నాటికి పిల్లలందరికీ ఈ కిట్‌లు అందజేస్తారు. ఈ కిట్‌లో కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రూ.953.71 కోట్లు ఖర్చు చేస్తోంది. రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఒకేసారి కిట్‌లు అందించాలని భావిస్తున్నారు.కిట్‌లను సకాలంలో స్కూల్స్‌కు చేర్చడానికి రాష్ట్ర, జిల్లా, మండల, పాఠశాల స్థాయిలో %ూూూ% కమిటీలను ఏర్పాటు చేశారు. కిట్‌లోని వస్తువుల నాణ్యతను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఒక సీనియర్ అధికారిని నియమించారు. వస్తువుల నాణ్యతను పరీక్షించడానికి క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో ూూూ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతి వస్తువును మూడుసార్లు తనిఖీ చేసిన తర్వాతే విద్యార్థులకు ఇస్తారు. కాంట్రాక్ట్ సంస్థల నుంచి వస్తువులు కొనుగోలు చేసిన దగ్గర నుంచి, అవి విద్యార్థులకు చేరే వరకు ఒక యాప్ ద్వారా పర్యవేక్షిస్తారు. ఫ్యాక్టరీ నుంచి లారీ బయలుదేరినప్పటి నుండి, అది మండలానికి చేరే వరకు అన్ని వివరాలు తెలుసుకోవచ్చు. స్కూళ్లకు పంపిణీ చేసిన తరువాత, విద్యార్థులకు అందినట్లు బయోమెట్రిక్ ద్వారా నమోదు చేస్తారు.ఏపీ ప్రభుత్వం స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు ఒక్కో కిట్‌కు ప్రభుత్వం రూ.2,279 ఖర్చు చేస్తోంది. 2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లకు మొత్తం రూ.953.71 కోట్లు ఖర్చవుతుంది. కేంద్రం రూ.175.03 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.778.68 కోట్లు భరిస్తాయి. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు యూనిఫాం కుట్టడానికి రూ.120, 9, 10 తరగతుల విద్యార్థులకు రూ.240 అందజేస్తారు. గత ప్రభుత్వంలో ఒక్కో కిట్‌ను రూ.2,462కు కొనుగోలు చేయగా..



కూటమి ప్రభుత్వం ఆ ఖర్చును రూ.2,279కి తగ్గించి, రూ.63.80 కోట్లు ఆదా చేసిందని చెబుతున్నారు.కొత్త రంగులతో యూనిఫాంలను అందిస్తున్నారు. అబ్బాయిలకు ఆలీవ్ గ్రీన్ ప్యాంట్, అమ్మాయిలకు గౌను, లైట్ ఎల్లో మరియు గ్రీన్ చారల చొక్కా ఇస్తారు. ఈసారి అబ్బాయిలకు, అమ్మాయి లకు వేర్వేరుగా కాకుండా ఒకే రంగులో యూనిఫాంలు ఇస్తున్నారు. ఆరో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ఇస్తారు. మైనారిటీ భాషలు మాట్లాడే విద్యార్థుల కోసం ఇంగ్లీష్-ఇంగ్లీష్ తో పాటు వారి మాతృభాషలో డిక్షనరీలు ఇస్తారు. ఈ డిక్షనరీలు తమిళ్, ఒడియా, కన్నడ, ఉర్దూ భాషల్లో అందుబాటులో ఉంటాయి. మొత్తానికి ఏపీ ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లను రెడీ చేసి స్కూల్స్ ఓపెన్ చేసే రోజు విద్యార్థులకు అందజేస్తుంది.

# రాత్రంతా జాగారం.. కాలనీల్లో అంధకారం..



ఆదిలాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ద్రోణి ప్రభావంతో వానలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం (జూన్ 9) గాలి వాన భీభత్సం సృష్టించింది. కలెక్టరేట్ రోడ్‌లో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంబాలు నేలకొరిగాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సంజీవ్ నగర్, విద్యానగర్, రవీంద్రనగర్, ఓల్డ్ హౌజింగ్ బోర్డ్ , కేఆర్కే కాలనీలో రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో తీవ్ర కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మున్సిపల్ సిబ్బంది ప్రధాన రహదారులపై చెట్లను తొలగిస్తున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి కరెంట్ సరఫరాను పునరుద్దరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్మల్ జిల్లా నిర్మల్ పట్టణంలోని పలువార్డుల్లో రాత్రి కురిసిన భారీ వర్షానికి వివిధ ప్రాంతాలలో ( కోర్టుదగ్గర, షేక్ సాహెబ్ పేట్ మజీద్ వద్ద) చెట్లు నేలకొరిగాయి. మున్సిపల్ కమిషనర్, టౌన్ సీఐ పర్యవేక్షణలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా నేలకొరిగిన చెట్లను తొలగించడం జరిగింది.మరోవైపు వర్షం కారణంలో నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలోనూ భారీ వర్షం బీభత్సం సృష్టించింది. అక్కడక్కడ పిడుగులు పడ్డాయి. పిడుగుపాటుకు పలు ఇళ్లల్లో టీవీలు, ఫ్యాన్లు కాలిపోయాయి. ఈదురు గాలులకు పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. భైంసా పట్టణంలోని ఏపీ నగర్ కాలోని ఏరియాలో పిడుగు పాటుకు పలు ఇండ్లలోని టీవీలు, ఫ్యాన్లు, కూలర్లు, కాలిపోయాయి. దీంతో బాధితులు లబోదిదో మంటున్నారు. రాత్రి కురిసిన వర్షానికి కరెంటు సరఫరా లేక ఇబ్బందులు పడ్డారు. గాలి వాన బీభత్సానికి పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి.

# పోలింగ్ బూత్ రూల్స్ మారాయి.. ఇక నుంచి కుటుంబం మొత్తానికి ఒకే చోట

హైదరాబాద్: తెలంగాణలో జూన్, జులై నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచాలని, అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాను పకడ్బందీగా పూర్తి చేయాలని, సిబ్బంది కొరత లేకుండా చూడాలని సూచించారు. ఓటర్ ఐడీల్లో మార్పులు, చేర్పులకు బీఎల్‌ఓలు సహకరించాలని తెలిపారు.తెలంగాణలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. జూన్, జులై రెండు నెలల్లోపే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో తాజాగా తెలంగాణ ఎన్నికల ముఖ్యాధికారి సుదర్శన్ రెడ్డి.. సోమవారం నాడు జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా పోలింగ్ రూల్స్ మారినట్లు వెల్లడించారు. ఆ వివరాలు.ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సరి చేసి.. ప్రత్యేక జాబితాను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక ఓటర్ల సౌకర్యార్థం.. వారికి అందుబాటులో ఉండేలా పోలింగ్ కేంద్రాలను కేటాయించాలని తెలిపారు. అలానే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్‌లని గుర్తించి.. వాటిని డివైడ్ చేసి.. కొత్త వాటిని ఏర్పాటు చేయాలని తెలిపారు.అలానే పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు, కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీలు, గుడిసెల్లో నివాసం ఉండే వారి కోసం.. వారికి సమీపంలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సుదర్శన్ రెడ్డి సూచించారు. ఇందుకోసం ప్రత్యేకంగా సర్వేలు నిర్వహించి.. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలను గుర్తించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలానే ఒక కుటుంబలోని సభ్యులందరూ.. ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.త్వరలోనే నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. ఎలక్షన్ విధుల కోసం సిబ్బంది కొరత లేకుండా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు తెలిపారు. అలానే ఎన్నికల నిబంధనలు, చట్టాలు ఓటర్ల జాబితా వంటి అంశాలపై అందరికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. బీఎల్‌ఓలు ప్రతి ఇంటికి వెళ్లి.. ఓటర్ల జాబితాను అప్‌డేట్ చేయాలని తెలిపారు. అలానే ప్రజలు ఎవైరాన తమ ఓటర్ ఐడీల్లో మార్పు, చేర్పులు చేసుకోవాలని భావిస్తే.. అందుకు అవసరమైన ఫారాలు అందించి.. వారికి సాయం చేయాలని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అలసత్వం పనికి రాదని అధికారులకు తెలిపారు.

# రైలు పట్టాల పక్కన కూర్చుని వందేభారత్ రైలు వెళుతుంటే.. తిక్క కుదిర్చిన పోలీసులు



ఒంగోలు: ప్రకాశం జిల్లా ఒంగోలులో వందే భారత్ రైలుపై రాళ్ల దాడి కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. మద్యం మత్తులో రైలులోని అద్దాలను ధ్వంసం చేసినట్లు గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి, రైల్వే ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి చర్యలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.ప్రకాశం జిల్లా ఒంగోలులో వందే భారత్ రైలుపై రాళ్లతో దాడి చేసిన ఘటన కలకలంరేపింది. ఈ కేసులో ముగ్గురు విద్యార్థుల్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 5న సూరారెడ్డిపాలెం – ఒంగోలు స్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. గంగవరపు రిషీంద్రబాబు, షేక్ ఖాదర్ బాషా, షేక్ ఆదిష్ కరీముల్లా అనే ముగ్గురు విద్యార్థులు ఒంగోలులోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్నారు. జూన్ 5న సాయంత్రం వీరు వైన్ షాపులో మద్యం కొనుగోలు చేశారు.. రైల్వే ట్రాక్ పక్కన మద్యం సేవిస్తూ సాయంత్రం 6:11 నుంచి 6:25 మధ్య వందే భారత్ రైలుపై రాళ్లు విసిరారు. రైలులోని సీ5, సీ8, సీ11 కోచ్‌లపై రాళ్లతో దాడి చేయగా.. అద్దాలు పగిలిపోయాయి.ఈ ఘటన జరిగిన వెంటనే రైల్వే పోలీసులు స్పందించారు.. ప్రయాణికులు, గార్డ్స్ నుంచి సమాచారం తీసుకున్నారు. రైలులోని సీసీ కెమెరాలను పరిశీలించారు. చుట్టుపక్కల ఉన్న వైన్ షాపుల వద్ద, రోడ్డుల వద్ద ఉన్న సీసీ కెమెరాలను కూడా పరిశీలించారు. ఆ ఫుటేజ్ ఆధారంగా ఈ ముగ్గురు విద్యార్థులు సాయంత్రం పార్టీ చేసుకుని అండర్ బ్రిడ్జి దగ్గర రైల్వే ట్రాక్ పక్కన మద్యం సేవించారని పోలీసులు గుర్తించారు. వీరు ముందు కోర్బా రైలుపైనా దాడి చేశారు.. ఆ తర్వాత వందేభారత్ రైలుపై రాళ్లు విసిరినట్లు గుర్తించారు..అయితే కోర్బా రైలుకు పెద్దగా నష్టం జరగలేదు.. ఆ తర్వాత వందే భారత్ రైలుపై దాడి చేశారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. రైల్వే ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలా ఆకతాయి చర్యలకు పాల్పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కేసులో రైల్వే పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీలను ఉపయోగించి నింది తులను గుర్తించారు.వందేభారత్ రైళ్లు ప్రారంభమైన తొలినాళ్లలో కొందరు ఆకతాయిలు రాళ్లతో దాడులకు తెగబడ్డారు. దీంతో రైల్వే పోలీసులు సీరియస్ యాక్షన్ తీసుకున్నారు. దీంతో ఈ తరహా ఘటనలు తగ్గిపోయాయి. చాలా రోజుల తర్వాత మళ్లీ ఒంగోలులో వందేభారత్ రైలుపైకి రాళ్లు విసరడం కలకలం రేపింది. ముగ్గురు విద్యార్థులు మద్యం మత్తులో రాళ్ల దాడిక పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఇలా రైల్వే ఆస్తుల్ని ధ్వంసం చేసినవారికి కఠిన శిక్షలు అమలు చేస్తారు. జరిమానాతో పాటుగా జైలుశిక్ష కూడా తప్పదని హెచ్చరిస్తున్నారు. ఆకతాయి పనులతో భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని రైల్వే పోలీసులు ఎన్నో సందర్భాల్లో.. పదే, పదే హెచ్చరిస్తున్నా సరే కొందరు మాత్రం తమ తీరు మార్చుకోవడం లేదు.

# చంద్రబాబు కాన్వాయ్‌తో ప్రజలకు ఇబ్బంది లేకుండా.. సింపుల్ టెక్నిక్‌తో భలే ప్లాన్

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాన్వాయ్ రాకపోకల వేళ ట్రాఫిక్ నిలిపివేత సమయాన్ని తగ్గించేందుకు పోలీసులు సరికొత్త 'వీఐపీ మూవ్‌మెంట్ మానిటరింగ్ సిస్టమ్'ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. దీని ద్వారా కాన్వాయ్ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఆపిన సమయాన్ని తగ్గించనున్నారు. ప్రస్తుతం 10 నిమిషాలుగా ఉన్న నిలిపివేత సమయాన్ని 5 నిమిషాలకు కుదించారు. ఈ వ్యవస్థను పూర్తిగా పరిశీలించాక అధికారికంగా ప్రారంభించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్ రాకపోకలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. సీఎం కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ ఎక్కువసేపు నిలిపివేయకుండా పోలీసులు సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు రాకపోకల సమయంలో ట్రాఫిక్ నిలిపివేత సమయాన్ని వీలైనంత తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నారు. పోలీసులు ప్రయోగాత్మకంగా 'వీఐపీ మూవ్‌మెంట్ మానిటరింగ్ సిస్టమ్' అనే వ్యవస్థను తీసుకొచ్చారు.. ఈ మేరకు ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. గతేడాది ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు వెంటనే తన కాన్వాయ్ కోసం సామాన్య ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దని.. ఎక్కువసేపు ట్రాఫిక్ నిలిపివేయొద్దని చంద్రబాబు అధికారులకు సూచించారు. అయితే చంద్రబాబు ప్రతిరోజూ గుంటూరు జిల్లాలోని ఉండవల్లి నివాసం నుంచి సచివాలయంతో పాటుగా.. ప్రకాశం బ్యారేజీ మీదుగా విజయవాడతో పాటూ విమానాశ్రయం వరకు వెళుతుంటారు. పోలీసులు చంద్రబాబు కాన్వాయ్ వెళ్లే మార్గంలో రెండు వైపులా 36 స్పెషల్ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు ఏఐ ఆధారంగా పనిచేసేలా సెట్ చేశారు.. వీటిని విజయవాడలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో లింక్ చేశారు.అమరావతి ప్రాంతంలో ఉన్న కొండవీటి వాగు ఎత్తిపోతల దగ్గర తొలి కెమెరా ఏర్పాటు చేయగా.. ఇది ఐవోటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) ఆధారంగా పనిచేస్తుంది. చంద్రబాబు కాన్వాయ్ ముందు వెళ్లే వాహనం అక్కడికి రాగానే.. ఆ కెమెరా జీపీఎస్ ఆధారంగా వెంటనే పసిగడుతుంది. అక్కడి వీడియోలను విజయవాడలో ఉండే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుస్తుంది. మొదటి కెమెరా నుంచి వచ్చిన సమాచారాన్ని బట్టి ఆ తర్వాత ఉండే మూడు పాయింట్లను అలర్ట్ చేస్తుంది. ఈ కెమెరాలు ఆటోమెటిక్‌గా ప్రతి పాయింట్ దగ్గర ట్రాఫిక్ ఆపిన సమయాన్ని లెక్కించి సర్వర్‌కు పంపిస్తాయి. అటు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వచ్చిన తర్వాత తొలి కూడలి కేసరపల్లి జంక్షన్ దగ్గర కూడా ఓ కెమెరాను ఏర్పాటు చేశారు.. ఇది ఐవోటీ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) ఆధారంగా పనిచేస్తుంది. అటు వైపు నుంచి ట్రాఫిక్‌ను అంచనా వేస్తారు.ఈ ప్రత్యేక వ్యవస్థను గత రెండు నెలలుగా పోలీసులు పరీక్షిస్తున్నారు. ఈ వ్యవస్థ పనిచేసేందుకు ప్రత్యేకంగా ఏఐ ప్రోగ్రామ్‌ను తయారు చేయించారు పోలీసులు. ప్రతి రోజూ



ముఖ్యమంత్రి చంద్రాబు కాన్వాయ్ ప్రయాణించే రూట్‌లో ముందు 10 నిమిషాల మేరకు ట్రాఫిక్ నిలిపివేత సమయం నమోదయ్యేది. ఇప్పుడు ఈ కొత్త వ్యవస్థ సాయంతో ఆ పది నిమిషాల సమయం ఐదు నిమిషాలే ఉంటోంది. ఈ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించిన తర్వాత అధికారికంగా ఈ వ్యవస్థను ప్రారంభిచాలని పోలీసులు భావిస్తున్నారు. సామాన్యులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నిలిపివేసే సమయం తగ్గించి.. ముఖ్యమంత్రి చంద్రబాబు కాన్వాయ్ వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు.

# పోలీసులు చేసిన చిన్న మిస్టేక్.. తప్పు లేకున్నా ఉద్యోగం కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్.. లోకేశ్ దృష్టికి సమస్య..!

అమరావతి :ఏపీఎస్ఆర్టీసీ కాల్ ఆన్ డ్రైవర్ ఇబ్బందుల్లో పడ్డాడు. డ్రైవర్ నడుపుతున్న బస్సు వెనుక టైర్ కింద ఓ వ్యక్తి వచ్చిపడి చనిపోయారు. అయితే పోలీసులు కేసు నమోదు చేయడంతో డ్రైవర్‌ను విధుల నుంచి తప్పించారు. అయితే సీసీ ఫుటేజ్‌ను బట్టి డ్రైవర్ తప్పులేదని ఆర్టీసీ అధికారులు గుర్తించారు. కానీ కేసు నమోదు కావడంతో ఉద్యోగంలోకి తీసుకోలేదు. దీంతో డ్రైవర్ మంత్రి నారా లోకేష్‌ను రిక్వెస్ట్ చేస్తూ తన సమస్యను వివరించారు.ఏపీలో ఓ ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు విచిత్రమైన సమస్య ఎదురైంది.. ఓ రోడ్డు ప్రమాదం ఘటనతో ఉద్యోగానికి దూరమయ్యాడు. తన తప్పు లేకుండా జరిగిన ప్రమాదం గురించి డిపో మేనేజర్‌కు తెలిసినా సరే పోలీసుల చేసిన చిన్న పొరపాటు కారణంగా.. తనను విధుల నుంచి పక్కన పెట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు కారణంగా తాను ఉద్యోగానికి దూరమయ్యానని.. తనకు అన్యాయం జరిగిందన్నారు. ఈ ఉద్యోగంపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నానని.. తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు ఆ బస్సు డ్రైవర్ సమస్యను వివరిస్తూ నెటిజన్ ఒకరు మంత్రి లోకేష్‌కు సమస్యను వివరించే ప్రయత్నం చేశారు.'గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారికి.. అయ్యా.. %+ూఖణ% ప్రసాద్ అనే నేను ఏపీఎస్ఆర్టీసీ ఆన్ కాల్ డ్రైవర్ గా గత ఆరేళ్లుగా పని చేస్తూ ూూ05 5275



(అమలాపురం్ శీ విజయవాడ) బస్ నడుపుతున్న సమయంలో ఒక వ్యక్తి కొత్తపేట బస్టాండ్ దగ్గర బస్సు వెనక టైర్ల కిందపడి చనిపోయాడు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో చాలా స్పష్టంగా ఉన్నా కూడా పోలీసులు ఎలాంటి విచారణ జరపకుండా కేవలం ఫిర్యాదు మేరకు %ఖీ×=% (116/2025) 19-05-2025 తేదీన నమోదు చేశారు. నా తప్పిదం లేని ప్రమాదానికి నన్ను బాధ్యుడిని చేస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేయడం వలన నన్ను విధుల నుండి తొలగించారు. ప్రమాదం తాలూకా వాస్తవాలను సిసి ఫుటేజిలను సేకరించి డిపో మేనేజర్ గారు విచారించి జరిగిన వాస్తవం తెలుసుకున్నారు. అయితే పోలీసులు సహకరించనందున నాకు డ్యూటీలు ఇవ్వడం లేదు' అన్నారు.'దీనివలన పేద కుటుంబానికి చెందిన నాకు తీరని అన్యాయం జరిగింది. నా తప్పు లేకపోయినా, నా డ్రైవింగ్ లైసెన్సు రద్దు కాకపోయినా విధులనుండి తొలగించినారు. దయచేసి తక్షణమే నాకు న్యాయం చేయకపోతే నా కుటుంబానికి జీవనోపాధి దూరం అవుతుంది. నా తప్పు లేకపోయినా నాకు శిక్ష వేయడం న్యాయం కాదు. దయచేసి నాకు నా కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా మిమ్మలను ప్రార్థిస్తున్నాను. దయచేసి రెగ్యులర్ డ్రైవర్ కు క్రమశిక్షణ చర్యలు ఏ విధంగా అమలు చేస్తారో అదేవిధంగా నాకు అమలు చేసి నన్ను విధులలోకి తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను' అంటూ తన ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉన్నా.. పోలీసుల కారణంగా తన ఉద్యోగానికి ఇబ్బంది ఎదురవుతోందన్నారు డ్రైవర్ ప్రసాద్. మంత్రి లోకేష్ వెంటనే స్పందించి తన సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. డ్రైవర్ సమస్యను వివరించడంతో పాటుగా ఈ ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను కూడా ట్వీట్ చేశారు. అందులో ఓ వ్యక్తి రోడ్డు పక్క నుంచి వచ్చి బస్సు టైర్ కిందకు వచ్చి పడటం కనిపించింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# కేరళ తీరంలో భారీ అగ్నిప్రమాదం.. సింగపూర్ నౌకలో పేలుళ్లు..!

న్యూఢిల్లీ : కేరళ తీరంలో కంటైనర్ కార్గో షిప్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కేరళలోని బేపోర్ తీరంలో సింగపూర్‌కు చెందిన వాణిజ్య నౌకలో మంటలు చెలరేగాయి. అందులో ఉన్న 22 మంది సిబ్బందిలో 18 మందిని నావికాదళ నౌక ×చీూ సూరత్ రక్షించింది. అయితే.. మంటలు చెలరేగగానే నౌక లోని 18 మంది సిబ్బంది సముద్రంలోకి దూకేశారు. వారిలో నలుగురు గల్లంతయ్యారు. 14 మందిని మాత్రం కోస్ట్‌గార్డ్ , నేవీ సిబ్బంది కాపాడారు. శ్రీలంక నుంచి ముంబైకి వెళ్తున్న సమయంలో నౌకలో ఈ ప్రమాదం జరిగింది. సింగపూర్‌కు చెందిన వీఎ వాన్ హాయ్ నౌకలో మంటలు చెలరేగిన సమయంలో 40 మంది సిబ్బంది ఉన్నారు. ప్రమాదం జరిగిన నౌకలో 650 కంటైనర్లు ఉండగా 20 కంటైనర్లు సముద్రంలో పడిపోయాయి. మంటలను ఆర్పడానికి నేవీతో పాటు కోస్ట్‌గార్డ్ సహాయక చర్యలు చేపట్టాయి. ఐఎన్ఎస్ సూరత్ నౌక కూడా సహాయక చర్యల్లో పాల్గొంటోంది. దాదాపు 270 మీటర్ల పొడవు ఉన్న ఈ నౌక ఈనెల 7న కొలంబో తీరం నుంచి బయల్దేరింది. ఇది ఇవాళ్టికి ముంబయికి చేరుకోవాల్సి ఉంది. కాని నిన్న ఉదయం నౌకలో పేలుడు జరగడంతో భారీ నష్టం జరిగింది. కంటైనర్లలో ఏమున్నదో ఇంకా కచ్చితమైన సమాచారం లేదు.కాగా.. మంగుళూరులో కంటైనర్ నౌకలో సహాయకచర్యలు .. నాలుగు నౌకలు మంటలార్పుతున్నాయి. ఇప్పటికే 18 మందిని కాపాడిన కోస్ట్‌గార్డ్.. నాలుగు నౌకలతో ఫైర్ ఫైటింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. కంటైనర్లలో పేలుళ్ల కారణంగానే అగ్నిప్రమాదం జరిగినట్లు అధికా రులు చెబుతున్నారు. వరుసగా పేలుతూ కంటైనర్లు మంటల్లో చిక్కుకున్నాయి. భారీ ఎత్తున పొగ దట్టంగా అలుముకుంది. కోస్ట్ గార్డ్‌కు సమాచారం ఇవ్వడంతో రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. పోర్టుకు 15 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వారిని మంగళూరులోని కుంటికానాలోని ఏజే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు.



# త్వరలోనే జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం..



నిజామాబాద్ : జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నట్లు ఎంపీ ధర్మపురి అర్వింద్?తెలిపారు. సోమవారం జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డితో కలిసి ఢిల్లీలో హెూం మంత్రి అమిత్ షాను కలిశారు. కార్యాలయ ప్రారంభోత్సవ అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్?మాట్లాడుతూ.. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు బోర్డు అధికారిక లోగోను కూడా అమిత్ షా ఆవిష్కరిస్తారని వెల్లడించారు.పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రధాని మోదీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమం జూన్ చివరి వారంలో ఉంటుందని స్పష్టం చేశారు. కచ్చితైన తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు. రాష్ట్ర సర్కార్ సైతం ఈ విషయంలో తనవంతు పాత్రను పోషిస్తోంది. నిజామాబాద్?లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని జాతీయ పసుపు బోర్డుకు కేటాయిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది.దేశంలో పసుపు పండించే సమాజానికి సాధికారత, ఆవిష్కరణ, ప్రపంచ మార్కెట్ ప్రాప్యత, కొత్త శకానికి ప్రతీకగా ఈ లోగో ఉండనుందని ఎంపీ అర్వింద్ తెలిపారు. ఈ బోర్డు ప్రధానంగా పసుపు సాగుదారులకు ఒక మలుపుగా నిలువనుందని అర్వింద్ తెలిపారు. అలాగే సహకార సంఘాల స్ఫూర్తిని, రైతుల నేతృత్వంలోని అభివృద్ధిని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విందులో మద్యం పోయలేదని కుటుంబాన్ని వెలేసిన గ్రామస్తులు!



న్యూఢిల్లీ : ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో వృద్ధ సభ్యుడి మరణం తర్వాత ఏర్పాటు చేసిన విందులో సాంప్రదాయ మద్యం 'హండియా' పోయ్యలేదన కారణంతో ఒక గిరిజన కుటుంబాన్ని బహిష్కరించిన సంఘటన సంచలనం సృష్టించింది. ఈ సంఘటన శరత్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశపద గ్రామంలో జరిగింది. అక్కడ సంతాల్ తెగకు చెందిన 67 ఏళ్ల రామ్ సోరెన్ మార్చి 27న మరణించాడు. ఒక నెల తర్వాత, అతని కుమారుడు సంగ్రామ్ సోరెన్ సంప్రదాయం ప్రకారం విందు ఏర్పాటు చేశాడు. కానీ అతను అందులో హండియా ఏర్పాటు చేయలేదు.తన తండ్రి మద్యపాన వ్యసనం కారణంగా మరణించాడని, కాబట్టి అతను తన విందులో హండియా పోయలేదని సంగ్రామ్ చెబుతున్నాడు. అయితే గ్రామస్థులు మాత్రం అతని నిర్ణయాన్ని తప్పుబట్టారు. హండియా పోయలేదన కారణంగానే గ్రామస్తులు సంగ్రామ్, అతని భార్య లచ్చా, ముగ్గురు పిల్లలను సామాజికంగా బహిష్కరించారు. ఆ కుటుంబం గ్రామంలోని చెరువు లేదా గొట్టపు బావి నుండి నీరు తీసుకోవడానికి అనుమతి లేదు. దుకాణాల నుండి వస్తువులు కొనడం కూడా నిషేధించారు. గ్రామస్తులు తమతో మాట్లాడరని లేదా వారికి ఎటువంటి పని ఇవ్వరని లచ్చా చెప్పారు.

పోలీసుల జోక్యం.. : సంగ్రామ్ ఫిర్యాదు తర్వాత, పోలీసు బృందం గ్రామానికి చేరుకుంది. ఎవరినైనా సామాజికంగా బహిష్కరించడం చట్టపరమైన నేరమని పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ రమాకాంత్ పాత్రా గ్రామస్తులకు వివరించారు. పరస్పర చర్చల ద్వారా ఈ విషయాన్ని పరిష్కరించుకునేందుకు ఆయన గ్రామస్తులకు రెండు రోజుల సమయం ఇచ్చారు. ఈ విషయం పరిష్కారం కాకపోతే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసక్తికరంగా శాంతల్ కమ్యూనిటీకి చెందిన ఒక పూజారి కూడా ఈ విందులో హండియా వడ్డించడం మతపరమైన బలవంతం కాదని, కానీ అది కుటుంబం కోరిక, ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుందని అంగీకరించారు. హండియాను ఒడిశా, జారండ్, బెంగాల్ గిరిజన సమాజంలో సాంప్రదాయ పానీయంగా పిలుస్తారు.

# జేఎన్టీయూ విద్యార్థులకు షాక్.. ఆ కోర్సు ఎత్తివేస్తూ సంచలన నిర్ణయం!



హైదరాబాద్: దేశంలోనే మొట్టమొదటి టెక్నాలజీ యూనివర్సిటీగా పేరొందింది యూనివర్సిటీ హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటి. అంతటి ప్రతిష్టాత్మక జేఎన్టీయూను సమస్యలు వీడటం లేదు. ముఖ్యంగా ప్రొఫెసర్ల కొరత ఈ వర్సిటీని పట్టిపీడిస్తోంది. మూడేళ్ల, క్రితం కొత్తగా ప్రవేశ పెట్టిన బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్ మెంట్ (బీబీఏ) కోర్సు బోధించేందుకు అధ్యాపకులు అందుబాటులో లేకపోవడంతో ఈ కోర్సును జేఎన్టీయూ రద్దు చేస్తున్నట్టు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ 'దోస్త్' పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తొలగించాలని ఉన్నత విద్యా మండలిని కోరింది.మేనేజ్ మెంట్ కోర్సుల్లో భాగంగా మార్కెటింగ్, ఫైనాన్స్, మానవ వనరుల నిర్వహణ, ప్రొడక్షన్, ఆపరేషన్‌లో భాగంగా మూడేళ్ల క్రితం బీబీఏ కోర్సును జేఎన్టీయూ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఒక్కో కోర్సులో 60 మందికి ప్రవేశం కల్పించారు. జేఎన్టీయూలో బీబీఏ కోర్సు పూర్తి చేస్తే క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు ఎంబీఏ చదివేందుకు అవకాశాలు ఈజీగా లభించే అవకాశాలు ఉండడంతో ఈ కోర్సుకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరారు. అయితే, తాజాగా ఈ కోర్సు బోధించే లెక్చరర్లు రిటైర్ కావడంతో వర్సిటీలో స్టాఫ్ కొరత ఏర్పడినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యామండలి నిబంధనల మేరకు.. వర్సిటీలో బీబీఏ కోర్సును భోదించేందుకు రెగ్యులర్ లెక్చరర్లు లేకపోవడంతో కోర్సును రద్దు చేయాల్సి వచ్చిందని వర్సిటీ అధికారులు చెబుతున్నారు. అయితే యూనివర్సిటీ అధికారుల నిర్ణయంపై విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. టీచింగ్ స్టాఫ్ రిక్వైర్‌మెంట్ పై సరైన అవగాహన లేకుండా కోర్సును ప్రవేశపెట్టమే కాకుండా.. ఇప్పుడు అంతే అనాలోచితంగా కోర్సును రద్దు చేస్తున్నారని మండిపడుతున్నారు. నార్త్, సౌత్ ఇండియాలో బీబీఏ కోర్సు ఫుల్ డిమాండ్ ఉందని.. అలాంటి కోర్సును తొలగించడమేంటని ప్రశ్నిస్తున్నారు. బీబీఏ కోర్సులను భోదించే లెక్చరర్లు రిక్రూట్ చేసుకోవాలని.. కోర్సును తొలగించకుండా కొనసాగించాలని విద్యార్థి సంఘ నాయకులు అంటున్నారు.

# బావమరుదులతో మహిళ ఎఫైర్.. చూడండి చివరకు ఎంత పని అయిందో



అమరావతి :బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామన్నపేటకు చెందిన 24 ఏళ్ళ మానికల దీపిక అలియాస్ ప్రమీల మిస్సింగ్ కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. కనిపించకుండా పోయిన మహిళను ఇద్దరు నిందితులు పథకం ప్రకారం హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. రామన్నపేట పంచాయతీ వినాయకపురంలో నివాసముండే మృతురాలు ప్రమీల భర్త మరణంతో చెడు వ్యసనాలకు బానిసగా మారింది. ఈక్రమంలో ఈగ వెంకటేశ్వరరావు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. నిజాంపట్నంకు చెందిన ఈగ వెంకటేశ్వరరావు గత కొంతకాలంగా రామన్నపేటలో ఉంటున్నాడు. ఈగ వెంకటేశ్వరరావు తనతో సన్నిహితంగా ఉండే సైకం నాగబాబుకు తన చెల్లెలిని ఇచ్చి వివాహం చేశాడు ఇదే సమయంలో ఒకవైపు వెంకటేశ్వరరావుతో వివాహేతర సంబంధం నెరపుతూనే మరోవైపు అతని బావ నాగబాబుతో చనువుగా ఉంటోంది అంతే కాకుండా వెంకటేశ్వరరావు చెల్లెలును వదిలేసి తనను వివాహం చేసుకోవాలని నాగబాబుపై ఒత్తిడి తెచ్చింది. ఈ విషయంలో ఈగ వెంకటేశ్వరరావు, సైకం నాగబాబులు ఒక్కటై ప్రమీల అడ్డు తొలగించుకోవాలని భావించి పథకం వేశారు మద్యం అలవాటు ఉన్న ప్రమీలను బీరు తాగుదామంటూ పందిళ్లపల్లి -తిమ్మసముద్రం రోడ్డులో ఉన్న నిర్జన ప్రదేశానికి తీసుకెళ్ళారు అక్కడ ప్రమీలకు పూటుగా మద్యం తాగించి బీరుబాటిల్‌తో ఆమె తలపై కొట్టి అనంతరం గొంతు నులిమి చంపేశారు. ఈ విషయం ఎక్కడా బయటపడకుండా ఉండేందుకు ఎప్పటిలాగే ప్రవర్తించ సాగారు ప్రమీల కూడా భర్త చనిపోయిన తరువాత చెడు వ్యసనాలకు బానిసగా మారి ఇంటి నుంచి కొన్నాళ్ళు బయటకు వెళ్ళి తిరిగి వస్తుండటంతో ఆమె మళ్ళీ వస్తుందన్న నమ్మకంతో బంధువులు ఆమెకోసం గాలించలేదు అయితే ప్రమీలను ఆమెతో వివాహేతర సంబంధం పెట్టుకున్న వెంకటేశ్వరరావు, అతని బావ నాగబాబులు చంపేశారంటూ గ్రామంలో ప్రచారం జరుగుతుండటంతో అలర్ట్ అయిన ప్రమీల బంధువులు ఈనెల 1వ తేదిన పోలీసులను ఆశ్రయించడంతో ప్రమీల హత్య కేసు వెలుగులోకి వచ్చింది.

నెలరోజుల క్రితం అదృశ్యం.. ఓ హత్యకేసు విచారణలో బయటపడ్డ ప్రమీల హత్య ఉదంతం

తొలుత ప్రమీల అదృశ్యంపై మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు ఈ క్రమంలో మరో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించింది. తాము హత్య చేసిన ప్రమీల మృతదేహ ం లభించిందని భావించిన నిందితులు వెంకటేశ్వరరా వు, నాగబాబులు తాము ప్రమీలను నెలరోజుల క్రితం హత్య చేసిన విషయాన్ని పోలీసుల ముందు ఒప్పుకున్నారు ఆమెను హత్య చేసి పూడ్చిపెట్టిన ప్రాంతాన్ని చూపించారు దీంతో అదృశ్యమైన ప్రమీల హత్యకు గురైందని పోలీసులు నిర్ధారించుకుని మృతదేహాన్ని వెలికితీశారు ప్రమీల మృతదేహాన్ని బంధువులు గుర్తించడంతో ఈగ వెంకటేశ్వరరావు, సైకం నాగబాబులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని చీరాల డిఎస్పి మొయిన్ తెలిపారు.చెడు వ్యసనాలకు బానిసగా మారిన మహిళ వివాహేతర సంబంధాలు పెట్టుకోవడం, ఈ కారణాలతో చెలరేగిన వివాదాల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయింది దీంతో అటు తండ్రి, ఇటు తల్లి లేక ఆమె ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు కట్టుతప్పిన జీవితాలు చివరికి అర్ధాంతరంగా ముగుస్తాయనడానికి ప్రమీల హత్య ఉదంతం ఓ ఉదాహరణగా నిలుస్తోంది.

# భాగ్యనగరంలో మొదలైన బోనాల సందడి..



హైదరాబాద్: మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపద్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి రివ్యూ మీటింగులో మంత్రి కొండా సురేఖ పలు సూచనలు చేశారు. జంట నగరాల్లోని మొత్తం 28 టెంపుల్స్ లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్దామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు చేయాలనీ అధికారులకు సూచించారు. గత సంవత్సరం పొన్నం ప్రభాకర్ గారికే ఇబ్బంది వచ్చింది. ఈసారి అలాంటి సన్నివేశం మళ్ళీ రిపీట్ కావొద్దని అధికారులకి సూచిస్తున్నా అని అన్నారు మంత్రి కొండా సురేఖ.ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని సూచించారు.

**గోల్కొండ లో ఈ నెల 26 తోలి బోనం..**

జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది. ఈ రోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ సంబురాల్లో రంగం, తొట్టెల ఊరేగింపు కూడా ఉంటుంది. కనుక దేవాలయాలకు ఇచ్చే చెక్స్ రెవెన్యూ అండ్ ఎండోమెంట్ కోఆర్డినేట్ చేసుకొని పండగ లకు ముందే పనులను పూర్తి చేయాలని.. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు. అదే విధంగా బోనాల జాతరలో విధులను నిర్వహించే పోలీస్ సిబ్బంది.. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని రకాల డిపార్ట్మెంట్ లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మొత్తం మీద ఈ బోనాల జాతరలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో భక్తులు వస్తారని.. కనుక ఎటువంటి తలెత్తకుండా.. ఏర్పాట్లలో ఎక్కడ లోపం లేకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు మంత్రి కొండా సురేఖ.

# Chirag Paswan's political chess: General seat, BJP and family feud

Those who had predicted that Chirag Paswan would contest from a reserved seat were proven wrong when it was announced that he would enter the Bihar Assembly elections from a general seat. The Lok Janshakti Party (Ram Vilas) has officially decided that Chirag Paswan will contest from an unreserved constituency — a significant political move, marking his first foray into state assembly politics. A resolution confirming this was passed at a party meeting, and now Chirag is poised to establish his own political turf — ready, like Hanuman, for a trial by fire.What prompted this bold decision? A significant undercurrent of pressure seems to be at play. The recent meeting between former LJP MP Pashupati Kumar Paras and Prince Raj Paswan with Union Home Minister Amit Shah has undoubtedly raised the political temperature for Chirag. During the last session of Parliament, Chirag made several statements that seemed at odds with the BJP's stance — on issues such as the creamy layer in reservations, lateral appointments, and the Waqf Board Amendment Act, 2024. His assertive tone unexpectedly invigorated the INDIA bloc, sparking speculation about a potential political shift in Bihar.In response, the BJP appeared to send a subtle message — neither Pashupati Paras nor Prince Raj is off-limits. The saffron party held individual meetings with several LJP MPs, leaving Chirag visibly unsettled. Even MPs close to the Paswan family were forced to issue clarifications. Meanwhile, RJD MLA Mukesh Roshan claimed that the BJP was in touch with three of Chirag's MPs. It seemed like an orchestrated pressure tactic by the BJP — an indirect attempt to rein in Chirag and remind him of the options available to them.According to Sangh sources, the BJP prefers the LJP to remain united under a single umbrella. They believe that splitting the Paswan vote through multiple factions could weaken its effectiveness. Yet, the BJP has always been adept at quiet, incremental consolidation. In the Lok Sabha elections, Pashupati Paras was appeased with promises, while Upendra Kushwaha was accommodated in the Rajya Sabha. Now, Paras has his hopes pinned on the 2025 assembly elections — but he also knows that neither the BJP nor JDU is likely to sacrifice seats to accommodate him separately.In the upcoming NDA seat — sharing arrangement, both Chirag and Paras will have to find a way to coexist within the limited number of seats allocated to LJP. If they fail to reconcile, it could deepen the rift and weaken the alliance. A splintered LJP — with Rashtriya Lok Janshakti Party (Paras faction) potentially fielding candidates against Chirag — might end up damaging the NDA by splitting the Paswan vote. There's also a looming risk that the Paras faction could drift toward the INDIA bloc.This possibility gains traction considering that Chirag Paswan faces opposition from within his extended family. RJD leader and Ram Vilas Paswan's son-in-law, Anil Kumar Sadhu, often targets Chirag publicly. In the Congress camp, Sunny Paswan — son of Nitish Kumar's minister Maheshwar Hazari — is also gearing up to challenge Chirag. Former Samastipur MP Prince Raj Paswan, too, could emerge as a contender.Despite these tensions, Pashupati Paras has indicated that he's open to reconciliation. In media statements, he has hinted that the relationship with his nephew can be mended, famously saying, "Blood is blood." Paras has even expressed this wish to the NDA leadership. But Chirag has remained firm. In interviews, he has reminded everyone how Paras had once broken away with MPs from Ram Vilas Paswan's original party and evicted him from the party office founded by his father. At that time, Chirag remarked, Paras saw neither his nephew nor his own brother's son.This political and personal tug-of-war is emblematic of a deeper struggle within Bihar's NDA ranks. Some believe the BJP is engaged in damage control, attempting to keep both factions of the LJP under a manageable umbrella. During the Lok Sabha elections, it was Pashupati Paras who bore the brunt of this internal cold war — losing both his ministerial berth and MPs. When he asked for a ticket for his ally Sunil Pandey in the Tarari bypoll, BJP denied the request.Still, during his recent meeting with Amit Shah, Paras reiterated his party's commitment to supporting the NDA in the 2025 assembly elections. Yet, his political future remains uncertain, caught between fading influence and limited bargaining power.Historically, LJP's performance in state elections has been inconsistent. In 2015, when it was part of the NDA, it contested 42 seats and won only two. In 2020, when Chirag went solo, the party contested 143 seats but won just one. The 2025 assembly elections will be the first time LJP contests as part of a broader NDA coalition that includes BJP, JDU, HAM, and RLM. BJP and JDU are expected to contest an equal number of seats — perhaps 100 each — leaving limited space for allies like LJP.Currently, a political "Laxman Rekha" has been drawn: Chirag Paswan's brother-in-law has been appointed Chairman of the SC Commission, and Jitan Ram Manjhi's son-in-law as Vice-Chairman-indicating NDA's effort to balance caste dynamics and internal

# India's skilled workforce can power the ageing world

The developed world does not require capital; it requires skilled, mobile, and motivated individuals. With a cohesive strategy, legal and ethical frameworks, and a visionary approach; with its young workforce India can become the world's hub for skilled individual exportsBy 2030, the world will face an unprecedented workforce shortage of nearly 50 million in developed economies such as the United States, Germany, Japan, South Korea, Canada, the United Kingdom, and Australia. A recent Global Access to Talent from India (GATI) foundation report indicates that this deficit could soar to 250 million by 2050 due to an ageing population, declining birth rates, and shrinking domestic talent pools.While automation and artificial intelligence (AI) may offer some solutions, the pace of technological substitution will not keep up with the demand for human capital from ageing industrial economies. In this context, India has a significant advantage with its demographic dividend of over 900 million working-age individuals, which is often seen as our greatest asset but could also become a demographic burden. To address this challenge, developing the largest pool of skilled and semi-skilled youth and India's established reputation for adaptability and competence could serve as a vital solution.India exports around 700,000 of its workforce overseas each year, primarily to sectors such as healthcare, transportation, technology, and hospitality. However, this number could increase to 2.5 million annually with an integrated national plan. Such growth in India's workforce exports would not only help meet global demand.But also, it could generate up to $300 billion in annual remittances — more than double the current $129 billion, which ranks India at the top globally. This makes foreign employment a key pillar of India's global economic outreach.

**Global Demand Hotspots**

The GATI report indicates that 20 nations will account for nearly 90 per cent of the projected global workforce shortage. The United States will require 11 to 12 million additional workers, followed by the United Kingdom (5 to 6 million), South Korea, Poland, Hungary, and the Czech Republic (4 to 5 million each), Germany and Russia (3 to 4 million each), and Japan (2 to 3 million).Other countries, including Canada, Australia, the Gulf states, Taiwan, the Netherlands, Austria, and Italy, will each need an additional 1 to 2 million workers. Additionally, smaller but high-income nations such as Singapore, Romania, Bulgaria, and Hong Kong will experience shortages ranging from 0.5 to 1 million.The demand is apparent, and India is poised to meet it head-on.

**Low to High Skills, All in Demand**

The estimated global demand, 70 per cent will be for medium — and low-skilled jobs: approximately 18 to 20 million for low-skilled positions, 6 to 8 million for medium-skilled roles, and 10 to 12 million for high-skilled jobs. Therefore, India's policy must align workforce training with this demand matrix.The challenge is not just to send more workers abroad but to align the right skills with the right locations and industries. A new approach to migration should focus on three key strategies: unleashing global demand, enhancing domestic supply, and building a resilient long-term migration ecosystem.

**Scaling up Skills**

Regarding demand, India must actively engage with destination countries to harmonise skill certifications and expedite mutual recognition agreements. To scale up skills on the supply side, India needs to invest significantly in enhancing technical education, soft skills, and foreign language training, particularly in countries like Japan and Germany, where language proficiency is crucial. Key strategies to overcome these barriers include school-level language exposure, industry-centric training, and efficient grievance redressal systems. Some forward-thinking state Gover nments are already making progress; for instance, certain Delhi Government schools have started offering Japanese as a language option and states like Telangana are pioneering returnee integration programs.However, these efforts require a nationwide approach and coordination. It is time for India to establish a centralised agency for global workforce mobility, similar to the Department of Migrant Workers in the Philippines or the Bureau of Manpower, Employment and Training in Bangladesh. Such an organisation could unite all stakeholders — ministries, state Governments, skill councils, recruitment agencies, and industry bodies — to coordi-



nate recruitment, ensure ethical migration practices, and monitor global demand in real-time. Equally important is developing financial support options for migration to help cover travel, training, and placement expenses, particularly for low and middle-income workers. The country also needs robust welfare systems to protect Indian workers abroad and facilitate grievance redressal and reintegration support for returnees. Additionally, it is essential to continuously map and focus on high-demand sectors for Indian talent. Beyond the traditionally prominent fields of healthcare, hospitality, domestic work, and logistics, India should also concentrate on emerging sectors such as green jobs in renewable energy, infrastructure development, digital public goods, and sustainability-linked startups, where skill gaps rapidly widen worldwide.

**Addressing Migration Barriers**

Despite progress, several challenges remain: Indian qualifications are often not globally recognised, and workers face high migration costs along with risks of exploitation by unscrupulous agents. The political discourse surrounding immigration remains contentious in countries such as the US, Canada, and Australia, with much of the opposition focusing on illegal migration. However, skilled, structured, and lawful migration is a top priority for most developed economies, not out of goodwill, but due to economic necessity. These countries require sufficiently skilled staff to sustain growth, support ageing populations, and maintain critical public services. This is where India, with its youthful population and expanding training infrastructure, can position itself as a credible global partner.

**Diplomatic Push**

Several initiatives have already been launched. For instance, Germany is expanding its Skilled Worker Visa program, while Japan has increased the categories of apprenticeship visas available for Indians.There are ongoing discussions with Eastern European countries regarding recognising Indian driving licenses. Meanwhile, India is signing Government-to-Government migration agreements with countries such as Australia, Austria, Denmark, Italy, and the UK. Through the Young Professionals Scheme, up to 3,000 Indians each year can reside and work in the UK for two years.

**Eight-Point Strategy**

India must implement an eight-point agenda to address these challenges effectively. First, it is essential to strengthen institutional coordination between central and state Governments. Second, a national migration agency should be established, incorporating international best practices.Third, skill certification requirements need to align with global standards. Fourth, a national industry association should be created to oversee and facilitate international mobility. Fifth, frameworks for migrant financing and insurance should be developed. Sixth, a new regulatory system must be implemented to monitor recruitment agencies and prevent exploitation. Seventh, support for the reintegration of returnees should be enhanced. Finally, bilateral and multilateral agreements must safeguard labour rights and welfare.

**The Way Forward**

The developed world does not require capital; it requires skilled, mobile, and motivated individuals. As ageing economies seek workforce support, India is uniquely positioned to provide this talent. With a cohesive strategy, legal and ethical frameworks, and a visionary approach, India can become the world's hub for credible, trained, and empowered individuals. The next wave of growth will not be driven by capital or commodities but by a capable workforce.

# What Now! Musk Supports Trump Again, But...



It is an established fact that billionaire Elon Musk had a significant role to play in the electoral campaign of Donald Trump in the recent American election. This was acknowledged by Trump himself as Elon was promoted as an integral member of the administration.However, there has been a fallout between the two of them after Trump removed the EV mandate that would necessitate 50% of electric vehicles on the road by 2030. This an eon who felt this would determine the prospect of his Tesla company.In this context, there has been a major followed between the two of them as Elon, even made a few cryptic social media posts against Trump and even called for his impeachment.However, the two of them appear to have found common ground again, and this has something to do with the recent protests that happened at the Los Angeles venue in the United States.Earlier Trump tweeted “A once great American City, Los Angeles, has been invaded and occupied by Illegal Aliens and Criminals. Now violent, insurrectionist mobs are swarming and attacking our Federal Agents to try and stop our deportation operations - But these lawless riots only strengthen our resolve.I am directing Secretary of Homeland Security Kristi Noem, Secretary of Defense Pete Hegseth, and Attorney General Pam Bondi, in coordination with all other relevant Departments and Agencies, to take all such action necessary to liberate Los Angeles from the Migrant Invasion, and put an end to these Migrant riots. Order will be restored, the Illegals will be expelled, and Los Angeles will be set free.”This was fully acknowledged by Elon as he supported this statement from Trump directly. This might just be a small acknowledgement, considering all that has been happening, but nevertheless, it is some sort of understanding, it must be said.

# Sonam Disliked Getting Physical With Husband, Told Lover Raj Kushwaha Before Murder

Indore woman Sonam Raghuvanshi, who is accused of plotting the murder of her husband Raja Raghuvanshi, had informed her boyfriend Raj Kushwaha that she disliked her husband's physical intimacy with her, India Today reported, citing sources.Sonam, who allegedly conspired with her lover just three days after their wedding, confessed about emotionally distancing herself from her husband in her chats with her boyfriend.Sonam Didn t Like Getting Physical With Husband Raja Raghuvanshi Told Lover Raj Kushwaha Before MurderWhat was supposed to be a romantic getaway for the newlyweds from Indore, Madhya Pradesh, quickly spiralled into a chilling crime. The case, now being probed by Meghalaya Police, reads like a real-life thriller.Raja and Sonam tied the knot on May 11 and set off for their honeymoon on May 20. Initially planning a trip to Kashmir, they changed their destination to Meghalaya due to reports of terror attacks. On May 22, they arrived in Mawlakhiyat village on a rented scooter, trekked down over 3,000 steps to Nongriat village, and stayed overnight at a homestay to visit the famous 'living roots' bridges.The next morning, around 6 a.m. on May 23, the couple checked out and left on their scooter for sightseeing-only to vanish without a trace.Their abandoned scooter was found near a café on the Shillong-Sohra road on May 24, prompting a search operation hampered by heavy rains.On June 2, Raja's badly decomposed body was discovered in a deep gorge near Wei Sawdong waterfall. Though his face was unrecognizable, a tattoo bearing his name confirmed his identity, according to a report in The Hindustan Times. The autopsy revealed he had been struck twice on the head with a sharp object, confirming foul play.Meanwhile, Sonam remained missing until June 4, when police recovered crucial evidence at the scene-a white shirt, a medicine strip, a broken phone screen, and a smartwatch. A murder case was formally lodged.indore's Additional Com missioner of Police, Rajesh Dandotiya, disclosed that Raj Kushwaha, Sonam's 20-year-old lover, had orchestrated the murder on May 18-just seven days after the wedding. Kushwaha allegedly enlisted three accomplices-Vishal Chauhan, Anand Kumar, and Akash Rajput-to carry out the killing.Sonam reportedly persuaded Raja to honeymoon in Meghalaya on May 19, and they departed the following day-a trip that ended in tragedy.

# Beware Indian Students in US: Don't Fall To This Scam!



The Indian student community in the United States has been growing larger and larger by the day with thousands of students flying to the US on a daily basis. In accordance with this, there are several scams and related activities that have been happening involving the Indian community.Here is one such story involving a young female Indian student who fell prey to a deportation scam that looted her for Rs 4.2 lakh.An Indian student named Shreya Bedi, who recently moved to the United States for higher studies, became a victim of a scam and lost ?4.2 lakh (around $5,000).The scam began when she received a call from someone pretending to be from U.S. Immigration. The caller claimed that there were problems with her immigration documents and that she could face deportation if she didn’t act quickly.They frightened her by saying she was involved in illegal activities and made it look official by using fake documents and video calls. Out of fear, Shreya followed their instructions. She was told not to contact anyone and to stay on a video call while transferring money to their account. She believed she was protecting her student status.Later, she realized it was a scam and reported it. The incident has shocked many other students and raised awareness about such frauds. Authorities have warned international students to be careful and never trust unknown callers asking for money or personal information.

# Indian Families Facing Racism In US? Here's Real Story!




Generally, when an Indian family moves to the United States, they go in search of quality life and think that life in the United States is going to be flowers and chocolate. But they are dealt with the harsh nature of reality, as there is a lot of racism and discrimination that goes into the general treatment.This was observed recently in the case of an Indian coding teacher who complained of discrimination and racial slurs from his elementary school kids.Apparently, the kids in the school were making fun of the food habits and also the ratio profile of the teacher who hailed from an Indian ethnicity. Him and he reportedly complained to the authorities as well, but with very little reciprocal efforts from the concerned department.Even at the school level, several Indian students and also teachers are reportedly facing multiple cases of racism as this is becoming a serious topic of concern for the community there.In reality, this situation has been existing for many decades now since the influx of the Indian population in the United States. There have been several complaints in this regard, but the local authorities are obviously not to bother about this cross country conflict.It has come down to a point where it could per perhaps be argued that this is going to be the situation of the Indian community in the United States and we simply have to make do with the same.However, none of these attributes are able to bring down the volume of the Indian population that has been travelling to the United States for better life and educational outcomes.

# Heartbreaking but true: Indian student deported, handcuffed!



The situation of the Indian students in the United States has become problematic under the Donald Trump regime as he has been enforcing strict visa and immigration policies. This reached a new high after the recent deportation drive that was started by Trump.Incidentally, a video of an Indian student in handcuffs getting departed from the United States has now surfaced on social media and it is going viral all over.A heartbreaking video from the U.S. has gone viral, showing an Indian student being deported in handcuffs at Newark Liberty International Airport. The young man was seen pinned to the ground, crying and begging, as officers restrained him.The video was shared online by Indian-American entrepreneur Kunal Jain, who was on the same flight. He called the incident a “human tragedy” and tagged India’s External Affairs Minister, S. Jaishankar.The Indian Consulate in the U.S. has taken note of the incident and said they are in touch with U.S. authorities to understand what happened. The video has caused public anger, with many people on social media calling the treatment cruel and inhumane.This is not the first such case. In February 2025, over 100 Indians were deported from the U.S. in handcuffs and chains, which led to protests in India’s Parliament.










# ధోనీని జేబు దొంగతో పోల్చిన రవి శాస్త్రి



టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీని మాజీ హెడ్ కోచ్, కామెంటేటర్ రవి శాస్త్రి జేబు దొంగతో పోల్చాడు. ధోనీ వికెట్ కీపింగ్ నైపుణ్యాన్ని కొనియాడుతూ పిక్ పాకెటర్ అనే పదాన్ని ఉపయోగించాడు. జేబు దొంగ కంటే ధోనీ చేతులు వేగంగా ఉంటాయని ప్రశంసించాడు. ధోనీని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) హాల్ ఫేమ్‌లో చేర్చింది. ఈ సందర్భంగా లండన్‌లో జరిగిన కార్యక్రమంలో రవి శాస్త్రి మాట్లాడుతూ.. ధోనీపై ప్రశంసల జల్లు కురిపించాడు.

**జేబు దొంగ కంటే వేగం..**

'ధోనీ చేతులు పిక్ పాకెటర్ కంటే వేగంగా ఉంటాయి. మీరు ఎప్పుడైనా భారత్‌లో.. ముఖ్యంగా అహ్మదాబాద్‌లోని ఒక పెద్ద మ్యాచ్‌కి వెళ్తే, మీ వెనుక ధోనీ ఉండకుండ చూసుకోండి. లేదంటే మీ పర్స్ మాయమైపోతుంది'అని రవి శాస్త్రి అనగా అక్కడ నవ్వులు పూసాయి. ధోనీ వేగవంతమైన వికెట్ కీపింగ్‌ను ప్రశంసిస్తూ.. రవి శాస్త్రి ఈ వ్యాఖ్యలు చేశాడు. ధోనీ తన కెరీర్‌లో మెరుపు వేగంతో ఎన్నో స్టంపౌట్స్, రనౌట్స్ చేశాడు. ధోనీ ప్రతికూల పరిస్థితుల్లోనూ ధైర్య ంగా ఉంటాడని రవి శాస్త్రి కొనియాడాడు. 'ధోనీ సున్నాకి ఔట్ అయినా.. ప్రపం చ కప్ గెలిచినా.. సెంచరీ కొట్టినా, డబుల్ సెంచరీ సాధించినా.. ఒకేలా ఉంటా డు. అతనిలో ఏ మాత్రం తేడా కనిపించదు.'అని రవి శాస్త్రి చెప్పుకొచ్చాడు.

**ఆ భావనే అద్భుతం..**

హాల్ ఫేమ్‌లో చోటు దక్కడంపై ధోనీ సంతోషం వ్యక్తం చేశాడు. 'ప్రపంచవ్యాప్తంగా అన్ని తరాల క్రికెటర్ల సేవలను గుర్తించే ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు లభించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఎంతోమంది గొప్ప క్రికెటర్ల మధ్య నా పేరు ఉండబోతోందన్న భావనే అద్భుతంగా ఉంది. ఇది నా కెరీర్‌లో ఎప్పటికీ మరిచిపోలేని క్షణం. చిరస్మరణీయంగా నిలిచిపోతుంది.'అని ధోనీ తెలిపాడు.భారత జట్టుకు మూడు ఐసీసీ ట్రోఫీలు (2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే ప్రపంచ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీ) అందించిన ఏకైక కెప్టెన్‌గా ధోనీ గుర్తింపు పొందారు. అతని నాయకత్వంలోనే భారత్ 2009లో టెస్టుల్లో నంబర్ వన్ స్థానానికి చేరుకుంది. ఈ అసాధారణ విజయాలు, వికెట్ కీపర్‌గా అతని అద్భుతమైన ప్రతిభకు గుర్తింపుగా ఐసీసీ అతన్ని హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చింది.

**ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకున్న భారత ఆటగాళ్లు**

బిషన్ సింగ్ బేడీ - 2009
సునీల్ గవాస్కర్ - 2009
కపిల్ దేవ్ - 2009
అనిల్ కుంబ్లే - 2015
రాహుల్ ద్రవిడ్ - 2018
సచిన్ టెండూల్కర్ - 2019
వినూ మన్కడ్ - 2021
డయానా ఎడుల్జీ - 2023 (మొదటి భారత మహిళా క్రికెటర్)
వీరేంద్ర సెహ్వాగ్ - 2023
నీతూ డేవిడ్ - 2024
మహేంద్ర సింగ్ ధోని - 2025

# క్రికెట్‌లో గరిష్ఠంగా ఎన్ని పరుగులు పరుగెత్తవచ్చు?

అంతర్జాతీయ క్రికెట్‌లో బ్యాటర్లు గరిష్ఠంగా 3 పరుగులు పరుగెత్తడం తరుచూ చూస్తుంటాం. కొన్నిసార్లు ఓవర్ త్రోల వల్ల, ఫీల్డర్ల తప్పిదాల వల్ల బ్యాటర్లు 4 పరుగులు కూడా పరుగెత్తారు. అయితే క్రికెట్‌లో గరిష్ఠంగా ఎన్ని పరుగులు పరుగెత్తవచ్చు? అంటే చాలా మంది తడబడుతారు. అలా పరుగెత్తే అవకాశం కూడా ఎక్కవ రాదు. దాంతో ఎవరూ ఈ విషయాన్ని పట్టించుకోరు. కానీ రన్స్ తీసే విషయంలో క్రికెట్ రూల్స్ ఏంటి? క్రికెట్ చరిత్రలో గరిష్ఠంగా ఎన్ని పరుగులు తీసారనే విషయాన్ని తెలుసుకుందాం.క్రికెట్ రూల్స్ ప్రకారం.. బంతి ఇన్ ప్లేలో ఉన్నంత వరకు బ్యాటర్లు వికెట్ల మధ్య ఎన్నిసార్లైనా పరుగెత్తవచ్చు. ఫీల్డింగ్ జట్టు బంతిని తిరిగి బౌలర్ లేదా వికెట్ కీపర్‌కు అందించే వరకు రన్స్ లెక్కించబడతాయి. గరిష్ఠంగా ఇన్ని పరుగులే అనే రూల్ ఏం లేదు. సాధ్యమైతే 100 పరుగులు కూడా పరుగెత్తవచ్చు. అయితే ఆచరణలో ఇది సాధ్యం కాదు. ఎందుకంటే ఫీల్డర్స్ చాలా చురుకుగా ఉంటారు. బంతిని వికెట్ కీపర్ లేదా బౌలర్‌కు అందజేస్తారు. అంతేకాకుండా బంతి బౌండరీ ధాటితే ఫోర్‌గా లెక్కిస్తారు. గాల్లో నుంచి బౌండరీ బయట పడితే సిక్సర్‌గా పరిగణిస్తారు. కాబట్టి ఎక్కువ పరుగులు తీసే అవకాశం ఉండదు. 1,2,3 పరుగులు పరుగెత్తడం సర్వసాధారణం. ఫీల్డర్ తప్పిదాలు, ఓవర్ త్రో కారణంగా అప్పుడప్పుడు 4 పరుగులు తీసిన ఘటనలు ఉన్నాయి. కొన్ని సార్లు 5, 6 పరుగులు తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. 1894లో విక్టోరియా వర్సెస్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో 286 పరుగులు పరుగెత్తారంట. క్రికెట్ చరిత్రలోనే ఇది చర్చనీయాంశమైన సంఘటన. ఈ మ్యాచ్‌లో బ్యాటర్ బంతిని కొట్టగా అది ఒక చెట్టులో ఇరుక్కు పోయిందట. బంతి కనిపించినప్పటికీ.. తీసేందుకు వీలు కాకపోవడంతో ఫీల్డింగ్ టీమ్ బంతి కోల్పోయినట్లు ప్రకటించాలి అంపైర్‌ను కోరిందట. కానీ అంపైర్ అంగీకరించకపోవడంతో బంతిని తెచ్చేలోపు బ్యాటర్లు 286 పరుగులు తీసారంట. అయితే ఈ ఘటనకు ఖచ్చితమైన ఆధారాలు లేవు. అయితే ఇదంతా ఓ కట్టు కథ అని, అప్పటి వార్త పత్రికలు కొట్టిపారేసాయి. ఆచరణలో, 22 గజాల పిచ్‌పై 286 పరుగులు పరుగెత్తడం అనేది దాదాపు 6 కిలోమీటర్లు పరిగెత్తినట్లు అవుతుంది. ఇది శారీరకంగా అసాధ్యం.

# బీచ్‌లో చిల్ అవుతున్న అందాల రీతూ

ఎన్టీఆర్ 'బాద్షా' సినిమా చిన్న పాత్రలో నటించిన రీతూ వర్మ ఆ తర్వాత పలు సినిమాల్లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు మూలాలు ఉన్న అమ్మాయి కావడంతో టాలీవుడ్ ఈ అమ్మడిని ఆశించిన స్థాయిలో ఆధరించలేదు. ప్రేక్షకులు ఈమెను ఆదరిస్తూ ఉన్నా కూడా ఇండస్ట్రీ వర్గాల వారు మాత్రం ఈమెకు తగ్గ పాత్రలు ఇవ్వలేదు. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాలకు ఈమెను హీరోయిన్‌గా కనీసం కన్సిడర్ చేయలేదు. అందుకే ఈ అమ్మడు చేసిన సినిమాలు అన్నీ కూడా చిన్నవి, మీడియం బడ్జెట్ సినిమాలు అనే విషయం తెల్సిందే. పెళ్లి చూపులు సినిమాలో హీరోయిన్‌గా నటించడం ద్వారా రీతూ వర్మకు మంచి గుర్తింపు దక్కింది.హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన రీతూ వర్మ నటనపై ఆసక్తితో అందాల పోటీల్లో పాల్గొంది. విల్లా మేరీ కాలేజ్ ఫర్ ఉమెన్ నుంచి ఇంటర్ పూర్తి చేసిన ఈ అమ్మడు మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. ఆ తర్వాత హైదరాబాద్‌లో నిర్వహించిన బ్యూటీ పోటీల్లో పాల్గొంది. అంతే కాకుండా మోడలింగ్‌లోనూ ఈ అమ్మడు ఆకట్టుకుంది. నటనపై ఆసక్తితో డాన్స్‌లోనూ శిక్షణ తీసుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ప్రతిభ ఉన్న నటి కావడంతో ఈమెకు మంచి ఫ్యూచర్ ఉంటుందని అంతా భావించారు. కానీ ఈ అమ్మడికి అంతగా ఆఫర్లు రాలేదు. ముఖ్యంగా ఈ అమ్మడికి పెద్ద సినిమాల్లో ఛాన్స్ దక్కలేదు.తెలుగులో ఆఫర్లు దక్కక పోవడంతో ఇతర భాషల్లోనూ ఈమె ప్రయత్నాలు చేసింది. తమిళ్‌లో పలు సినిమాల్లో నటించిన ఈ అమ్మడు ఇతర భాషల్లో నటించాలని భావించింది. తమిళ్‌లో మంచి గుర్తింపు దక్కించుకున్నప్పటికీ తెలుగులో ఈమె చేసిన పాత్రలు గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఈ ఏడాదిలో మజాకా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అంతకు ముందు స్వాగ్ సినిమాలోనూ ఈమె నటించి మెప్పించింది.



తమిళ్‌లో ఈమె చేసిన మార్క్ ఆంటోనీ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమాలకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కుతున్నా అదృష్టం కలిసి రాకపోవడంతో స్టార్ డం దక్కడం లేదు. తెలుగులో ఈ అమ్మడు స్టార్ హీరోల సినిమాల్లో నటించడం కోసం వెయిట్ చేస్తుంది.ఇన్‌స్టాగ్రామ్‌లో భారీ ఫాలోయింగ్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందాల ప్రదర్శణ చేస్తూ అలరిస్తూ వస్తుంది. తాజాగా ఈ అమ్మడు బీచ్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. కాన్స్టాన్స్ లెమురియా ప్రస్లిన్ సీషెల్స్ ప్రాంతంలో తీసుకున్న ఈ అమ్మడి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బీచ్‌లో చిల్ అవుతున్న ఈ అమ్మడి ఫోటోలు చాలా కూల్‌గా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి అంటూ అభిమానులతో పాటు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందాల రీతూ ఎప్పటిలాగే ఈ సినిమాతోనూ మెప్పిస్తుంది. మరి ముందు ముందు అయినా ఈఅమ్మడికి ఆఫర్లు మరిన్ని వస్తాయా అనేది చూడాలి.

# సూపర్ హిట్టు వచ్చినా ఆమెను పట్టించుకోరేంటి..?

టాలెంట్ ఉన్నా కూడా కొంతమంది హీరోయిన్స్ కి ఎందుకో పెద్దగా లక్ కలిసి రాలేదు. అయినా సరే వాళ్ల టాలెంట్ తో నెట్టుకొస్తుంటారు. అలాంటి వారిలో ఒకరు చెన్నై చిన్నది ఐశ్వర్య రాజేష్. తెలుగు మూలాలున్న ఈ భామ తమిళ్ లో పుట్టి పెరగడం వల్ల అక్కడ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. సినీ నేపథ్యం ఉన్నా కూడా అవకాశాల కోసం కొత్త వాళ్ల లానే కష్టపడింది. తమిళ్ తో పాటు మలయాళ, కన్నడ సినిమాలను చేస్తూ తెలుగు లో వరల్డ్ ఫేమస్ లవర్ చేసింది.ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఐతే ఐశ్వర్యని చూస్తే కట్టు బొట్టు చక్కని తెలుగు అమ్మాయిలానే ఉంటుంది. అందుకే అమ్మడికి లేట్ అయినా సక్సెస్ వచ్చింది. విక్టరీ వెంకటేష్ చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అమ్మడు సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమాలో ఐశ్వర్య రాజేష్ పాత్ర ఆడియన్స్ ని ఖుషి చేసింది. ఐతే ఇన్నాళ్లు తెలుగులో సక్సెస్ లేదు కాబట్టి అవకాశాలు రాలేదు అనుకున్నారు కానీ సంక్రాంతికి వస్తున్నాం లాంటి బ్లాక్ బస్టర్ పడ్డాక కూడా అమ్మడికి మరో ఛాన్స్ రాలేదు.సూపర్ హిట్ కొట్టాక కూడా అవకాశం రాకపోవడం షాకింగ్ గానే ఉంది. ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం తమిళ్ లో 3 సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. వీటితో పాటు అమ్మడు ఓ కన్నడ సినిమా చేస్తుంది. తెలుగులో ఇంకా ఇంకా సినిమాలు చేయాలని ఉందని ఐశ్వర్య కోరుతున్నా ఆమెకు సరైన ఛాన్స్ లు మాత్రం రావట్లేదు.ఐశ్వర్య రాజేష్ మాత్రం ఓ పక్క కోలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూనే తెలుగు నుంచి వచ్చిన ఛాన్స్ లు చేస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి చేస్తున్న మెగా 157 లో కూడా ఐశ్వర్య రాజేష్ నటిస్తుందని టాక్ నడుస్తుంది. అదే నిజమైతే మాత్రం ఐశ్వర్య పంట పండినట్టే లెక్క. ఆల్రెడీ చిరంజీవి సినిమాలో నయనతార హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఐశ్వర్య రాజేష్ చేసినా సెకండ్ హీరోయిన్ గా చేయాల్సిందే. మరి ఆ ఛాన్స్ కూడా ఉందో లేదో త్వరలో తెలుస్తుంది.



# రికార్డులే టార్గెట్ గా రాజాసాబ్..?

రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ నుంచి వస్తున్న అప్డేట్స్ ఫ్యాన్స్ ని ఖుషి చేస్తున్నాయి. త్వరలో టీజర్ ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన రిలీజ్ డేట్ కూడా తెలిసింది. ఇలా వరుస అప్డేట్స్ ప్రభాస్ ఫ్యాన్స్ ఇన్నాళ్లు రాజా సాబ్ మీద చూపించిన అసంతృప్తి అంతా పోయింది. డిసెంబర్ ఫస్ట్ వీక్



రిలీజ్ అవుతున్న ప్రభాస్ రాజా సాబ్ సినిమా భారీ రికార్డుల మీద టార్గెట్ పెట్టాడని తెలుస్తుంది. థ్రిల్లర్ జోనర్ లో రాబోతున్న రాజా సాబ్ సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయని తెలుస్తుంది.సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. సలార్ 1, కల్కి 2898 ఏడి కన్నా రాజా సాబ్ తో ఎక్కువ వసూళ్లు చేసేలా ప్లాన్ చేస్తున్నారట. ప్రభాస్ సినిమా అంటే నార్త్ సైడ్ ఆడియన్స్ లో ఒక విపరీతమైన బజ్ ఉంటుంది. రాజా సాబ్ నుంచి ఇప్పటివరకు ఒక మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చింది. నెక్ట్స్ టీజర్ తో అంచనాలు డబుల్ చేయాలని చూస్తుంది.బాహుబలి ప్రభాస్ కాబట్టి ఏది ఎలా ఉన్నా రిలీజ్ టైం కు ఆ హైప్ కచ్చితంగా వస్తుంది. ఇక సినిమా ఏమాత్రం అంచనాలకు తగినట్టు ఉన్నా కూడా నెక్ట్స్ లెవెల్ రికార్డులు సాధిస్తుంది. కచ్చితంగా పాన్ ఇండియా లెవెల్ లో రాజా సాబ్ వసూళ్ల మోత మోగుతుందని చెప్పొచ్చు. రాజా సాబ్ మూవీ లో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్ హీరోయిన్ గా నటిస్తుంది. నిధి అగర్వాల్ కూడా మరో కథానాయికగా నటిస్తుందని తెలిసిందే.రాజా సాబ్ సినిమాకు థమన్ మ్యూజిక్ సంథింగ్ స్పెషల్ కానుంది. ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ కి ఉన్న డౌట్స్ అన్నీ కూడా టీజర్ తో క్లియర్ అవుతాయని. ఆ నెక్ట్స్ ఇక సినిమా రిలీజ్ తో రికార్డులు సృష్టిస్తుందని అంటున్నారు. ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఇప్పటివరకు జరిగింది పక్కన పెడితే ఈ ఆరు నెలల్లో సినిమాకు కావాల్సినంత బజ్ తెచ్చేలా సూపర్ ప్రమోషన్స్ చేస్తారని తెలుస్తుంది. మారుతి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమా పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమా తర్వాత హను రాఘవపూడి డైరెక్షన్ లో ఫౌజీ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా నెక్ట్స్ ఇయర్ సమ్మర్ లేదా సెకండ్ హాఫ్ రిలీజ్ ప్లానింగ్ ఉంది. దీనితో పాటు సందీప్ వంగ డైరెక్షన్ లో ప్రభాస్ స్పిరిట్ సినిమా కూడా సెట్స్ మీదకు వెళ్లాల్సి ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM